# ఉపాధ్యాయులు లేరని విద్యార్థుల నిరసన



విద్యార్థులతో కలిసి జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న తల్లిదండ్రులు

**అలంపూర్ సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** జోగు లాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండలం బొం కూరు గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల 8,9వ తరగతి విద్యార్థులు,బుధవారం రోడ్డు పైకి ఎక్కి వారి తల్లిదండ్రులు గ్రామస్తులు నిర సన వ్యక్తం చేశారు. 240 మంది విద్యార్థులకు కేవలం నలుగురు మాత్రమే ఉపాధ్యాయులు ఉండడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు ప డుతున్నామని మండల జిల్లాస్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఎవరు స్పందించకపోవడంతో బుధవారం రోజు విద్యార్థులు మాకు ఉపాధ్యా యులు కావాలని జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. మరియు జిల్లా విద్యాశాఖ అధికారి అనేకసార్లు తెలియజేసిన ఎవరు స్పందించకపోవడంతో రోడ్డుపైకి రావడం జరిగిందని విద్యార్థులు వారి తల్లిదండ్రులు గ్రామస్తులు తెలిపారు. వెంటనే విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులను నియమించాలని కోరారు.పూర్తిస్థాయిలో చదువును నేర్చుకోవాల్సి న విద్యార్థులు ఉపాధ్యాయులు లేకపోవడంతో చాలీచాలని విద్యతో సతమతమవుతున్నామని పాఠశాల విద్యార్థులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఇకనైనా జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారి స్పందించి పూర్తిస్థాయిలో ఉపాధ్యాయు లను నియమించాలని విద్యార్థులు తల్లిదండ్రులు,గ్రామస్తులు కోరుతున్నారు.


మహబూబ్‌నగర్



వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల్/నారాయణపేట




రక్తదానం చేస్తున్న వారిని అభినందిస్తున్న ఎంపీ డీకే అరుణ

# వెల్లువెత్తిన అభిమానం..

- ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా 881 యూనిట్ల రక్తదానం
- జిల్లాలో 11 శిబిరాలు ఏర్పాటు

రక్తదాతలను అభినందించిన ఎంపీ డీకే అరుణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా అభిమానం వెల్లువెత్తింది. జిల్లాలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాల్లో యువకులు పార్టీ శ్రేణులు మోడీ అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి రక్తదానం చేశారు. సేవ పర్వం జిల్లా కన్వీనర్ కొత్తకోట కిరణ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన బుధవారం భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా జిల్లాలో 11 చోట్ల ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాలలో 881 యూనిట్ల రక్తదానం భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు చేశారు. ఈశిబిరాలను పార్లమెంటు సభ్యురాలు ఎంపీ డీకే అరుణమ్మ సందర్శించి రక్తదానం చేసిన వారిని అభినందించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 78 యూనిట్లు రక్తదానం చేయగా భగీరథ కాలనీలో ఏర్పాటు చేసిన శిబిరంలో 75, కొత్త గంజిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 119, భూత్పూర్ మండల కేంద్రంలో 115, మదనాపూర్ మండలంలో 50 ,కొత్తకోట మండలంలో 82 ,జడ్చర్ల రూరల్ మండలంలో 55, జడ్చర్ల పట్టణంలో 85, నవాబ్ పేట లో 96 , బాలానగర్ 75 ,మిడ్జిల్ మండలం 51, మొత్తంగా 881 యూనిట్ల రక్తదానం భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు చేయడం జరిగింది. కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ మెంబర్ జి.పద్మజా రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్ రెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీ రెడ్డి, నగిలి రమేష్ కుమార్, కిరణ్ కుమార్ రెడ్డి, రాజు గౌడ్, రాజేష్, నవీన్ కుమార్ రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమంలో తెలంగాణ ఆదర్శం

రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం వేడుకలు

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు

అలరించిన చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు



జాతీయ పతాకావిష్కరణ చేస్తున్న మంత్రి జూపల్లి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా ఉందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన ఆయన, జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస రెడ్డి, జె.అనిరుధ్ రెడ్డి, జి.మధుసూదన్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అనితా మధు సూదన్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్,జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,ఎస్.పి.డి. జానకి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహ రెడ్డి,అన్నిశాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తోంది. తెలంగాణ నిజాం పాలన నుండి ప్రజాస్వామ్య వ్యవస్థకు పరివర్తన చెందిన రోజు సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.ముఖ్యమంత్రిగా ఏ.రేవంత్ రెడ్డి డిసెంబర్ 7వ తేదీన అధికార పగ్గాలు చేపట్టిన నాటి నుంచే తెలంగాణలో అసలైన స్వేచ్ఛా స్వాతంత్ర్య వాతావరణం వెల్లివిరిసింది. ప్రజలు పోరాడి సాధించుకున్న తెలంగాణ స్వరాష్ట్రంలో ప్రజాస్వామిక శకం ఆరంభమైంది.కొత్త ప్రభుత్వంలో ప్రజాపాలన, పారదర్శక పాలన,సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజికన్యాయం, సమానఅవకాశాలు దక్కాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు కంకణం కట్టుకుందన్నారు. సంకల్పబలం,చిత్తశుద్ధి,సమర్థత, నిజాయితీ, పునాదులుగా నిర్మితమైన మా ప్రభుత్వానికి అలవి కానివి లేనే లేవని నిరూపించామన్నారు. జిల్లాలో ఇప్పటికి దాదాపు 2.45 కోట్ల మంది మహిళలు మహాలక్ష్మి పథకాన్ని వినియోగించుకున్నారు. దీని ద్వారా మహిళలకు 114.62 కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందన్నారు. రూ. 500 కే గ్యాస్ సిలిండర్ మహాలక్ష్మి పథకం కింద 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లను అర్హులైన వారందరికి సరఫరా చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు మహాలక్ష్మి పథకం క్రింద అర్హులైన 1,02,658 వినియోగదారులకు 3.85 లక్షల గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశామన్నారు. దీనికి గాను ప్రభుత్వం 11 కోట్ల రూపాయల సబ్సిడీ అందించిందన్నారు. గృహజ్యోతి పథకంనెలకు 200 యూనిట్ల విద్యుత్ ను అర్హులైన వినియోగదారులకు ఉచితంగా ఇస్తున్నామన్నారు. మహబూబ్ నగర్‌జిల్లాలో ఇప్పటి వరకూ 1,32,931 జీరో బిల్లులు జారీచేయడం జరిగింది. ఈ పథకం కింద ఇప్పటివరకూ ప్రభుత్వం 58.08 కోట్ల రూపాయలను సబ్సిడీ అందజేసిందనీ, ఆరోగ్యశ్రీ పథకం కింద అర్హులైన వారందరికి వైద్య ఖర్చుల నిమిత్తం 5లక్షలరూపాయల పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచడం మా ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఇప్పటివరకు 6,878 ఇండ్ల పనులు మొదలయ్యాయన్నారు. వాటిలో 4,069ఇండ్ల బేస్మెంట్‌లు, 1,035 గోడలు నిర్మాణం,342 ఆర్‌సిసిస్లాబులు పూర్తయ్యాయనీ, రాష్ట్ర ప్రభుత్వం నుంచి 4,103 ఇండ్లకు సుమారు రూ.43 కోట్లు నిధులు విడుదల కాబడ్డాయన్నారు. జిల్లాలోని 50,337 మంది విద్యార్థిని, విద్యార్థులకు రెండు జతల స్కూల్ యునిఫామ్స్ ఎస్‌హెచ్‌జి మహిళలచే కుట్టి సరఫరా చేయడం జరిగింది. మరియు -మిగతా4లో..



పట్టుబడ్డ యువకులతో ఎక్సైజ్ సిఐ, ఎస్ఐ

ఒక్క మెసేజ్ చాలు..

# ఇంటికే గంజాయి..

- 10 గ్రాముల గంజాయి.. రూ.600
- హైదరాబాదులో కొని జడ్చర్లలో విక్రయం..
- వాహనాల తనిఖీల్లో పట్టుబడ్డ ఇద్దరు యువకులు
- రూ. 20వేల విలువగల మూడువందల గ్రాముల గంజాయి, స్కూటీ స్వాధీనం

**జడ్చర్ల , సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** తమ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్లో ఒక మెసేజ్ చేస్తే చాలు ఇంటి వద్దకే గంజాయి పంపించే వెసులుబాటు కల్పించారు ఘనులు.. కొత్తరకం ట్రెండ్ సృష్టిస్తూ యువకులను మత్తులోకి దించే ప్రయత్నాలు యథేచ్ఛగా మొదలుపెట్టారు. విషయం పోలీసుల దాకా చేరడంతో గుట్టు రట్టు చేసి ఇద్దరు యువకులను అరెస్టు చేసిన ఘటన జడ్చర్ల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. జడ్చర్ల మున్సిపాలిటీలోని కుమ్మరివాడకు చెందిన కె.కుమార్ అలియాస్ మింటూ రాజాపూర్ మండలం ముదిరెడ్డిపల్లి గ్రామంలో నివాసం ఉంటున్న బీహార్ రాష్ట్రానికి చెందిన బీజేష్ కుమార్ ఇద్దరూ వ్యక్తులు స్కూటీపై వెళ్తుండగా వాహనాల తనిఖీల్లో భాగంగా పోలీసులకు అనుమానాస్పదంగా కనిపించారు. వారిని అదుపులోకి తీసుకొని విచారించగా అసలు విషయం -మిగతా4లో..





రోడ్డుపై చెల్లాచెదురుగా పడి ఉన్న మృతదేహాలు

# ఘోర రోడ్డు ప్రమాదం

ఇద్దరు మృతి ఒకరికి తీవ్ర గాయాలు

**వనపర్తి క్రైమ్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా నాచహళ్లి గ్రామ సమీపంలో బుధవారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం సంభవించింది. నాచహళ్లి గ్రామం నుండి పెబ్బేరు వైపు వెళ్తున్న ఆటో ఒక్క సారిగా అదుపు తప్పడంతో వనపర్తి నుండి పెబ్బేరు వైపు వెళ్తున్న లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో వనపర్తికి చెందిన రాజు నాచహళ్లి గ్రామానికి చెందిన రవి అక్కడికక్కడే మృతి చెందగా రవి భార్యకు గాయాలయ్యాయి. ప్రమాదంలో క్షతగాత్రులు ఒకే కుటుంబానికి చెందిన వారు కావడంతో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. క్షతగాత్రులను వనపర్తి జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించి గాయపడ్డ వారికి చికిత్స అందించారు. మృతి చెందిన వారిని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీలో ఉంచారు.

అమరుల త్యాగాలకు

# రుణపడి ఉన్నాం

జాతీయ పతాకావిష్కరణ చేసిన మంత్రి వాకిటి శ్రీహరి



జాతీయ పతాకావిష్కరణ చేస్తున్న మంత్రి

**నారాయణపేట, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ వేడుకలలో భాగంగా నారాయణపేట కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్, ఎస్పీ యోగేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ సదా శివ రెడ్డి, వివిధ శాఖల అధికారులు అణాధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు అధికారులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ భారతదేశంలో విలీనం అయి 77 ఏళ్లు పూర్తయి 78వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న చారిత్రకమైనది స్వేచ్ఛ స్వతంత్రం కోసం అమర వీరులు చేసిన త్యాగాలకు మనం రుణపడి ఉన్నాం రజాకారుల దమనకాండకు చెక్ వేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్,పండిట్ జవహర్ లాల్ నెహ్రూ కృషిని స్మరించుకోవాలి అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం చేపట్టిన సంక్షేమ పథకాల వివరాలు తెలియజేసిన మంత్రి మహాలక్ష్మి పథకం కింద గ్యాస్ సిలిండర్ ధరను ..500కు పరిమితం చేశారు. నారాయణపేట జిల్లాలో ఇప్పటివరకు 69,808 మంది లబ్ధిదారులకు 1,89,969 సిలిండర్లు సబ్సిడీతో అందించగా రూ.4.66 కోట్లు నేరుగా ఖాతాల్లో జమయ్యాయి అని తెలిపారు.

కొండారెడ్డిపల్లి గ్రామాన్ని

# ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి..

గ్రామ అభివృద్ధిలో నూతన ప్రణాళికలు..

ప్రాధాన్యతతో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

విద్యుతీకరణ సోలార్ గ్రామం ప్రణాళిక..

అభివృద్ధి పనులపై సమీక్ష...

గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎనుముల కృష్ణారెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, కలెక్టర్ బాదావత్ సంతోష్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 17 ప్రభాత వార్త:** వంగూర్ మండలం కొండారెడ్డి పల్లి గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులపై గ్రామ పంచాయతీ కార్యాలయంలో కొండారెడ్డి పల్లి గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎనుముల కృష్ణారెడ్డి,ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నిర్వహించారు. కొండారెడ్డిపల్లి గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనుల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం గ్రామంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులపై జిల్లాకలెక్టర్‌కు వివరించారు. జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశంలో శాఖల వారీగా అభివృద్ధి పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ కొండారెడ్డిపల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు తమ తమశాఖలకు కేటాయించిన పనులను ప్రాధాన్యత క్రమంలో అమలు చేయాలని సూచించారు. అభివృద్ధి పనులపై తరచూ మానిటరింగ్ నిర్వహించి, లోపాలను వెంటనే సరిదిద్దాలని కూడా ఆదేశించారు. పనుల నాణ్యతపై ఎలాంటి రాజీ ఉండకూడదని, సమయపాలనకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను హెచ్చరించారు. కొండారెడ్డిపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. గ్రామంలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని సమీక్షించిన కలెక్టర్, పనులను వేగవంతం చేసి సమయానికి ప్రజల వినియోగానికి అందించాలని ఆదేశించారు. చిల్డ్రన్ పార్కులు, ఓపెన్ జిమ్‌లు, పోస్టాఫీస్, యూనియన్ బ్యాంక్, ప్రాథమిక ఉన్నత పాఠశాల అదనపు భవనాలు, విద్యుతీకరణ, వ్యాయామశాల వంటి అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, అన్ని వసతులతో రూపుదిద్దుకోవాలని సూచించారు. గ్రామంలో కొనసాగుతున్న రోడ్లవిస్తరణ పనులను పరిశీలించారు. గ్రామ రవాణా వ్యవస్థ సులభతరం కావాలంటే రోడ్ల నిర్మాణం, విస్తరణ అత్యంత కీలకమని సూచిస్తూ, పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని విభాగాధికారులకు ఆదేశాలు జారీ చేశారు.గ్రామంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న చివరిదశ అభివృద్ధి పనులను, నాణ్యత ప్రమాణాలను అతిక్రమించకుండా, నిర్ణీత గడువుకి పూర్తి చేసి ప్రజల -మిగతా4లో..



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లక్ష్యాన్ని చేరుకోవాలి

నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణ పేట, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** సింగారం చౌరస్తాలోని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో బుధవారం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్లసమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ప్రతి అర్హుడికి ఇల్లు – మిగతా4లో..



సమావేశంలో మాట్లాడుతున్న తల్లోజు ఆచారి

ధర్మ రక్షణ కోసమే

# బిజెపిలో చేరా...

- గువ్వల ఒంటరి కాదు... కమల సైన్యం అండగా ఉంది..
- కాంగ్రెస్ ఇష్ట రీతిలో వ్యవహరిస్తే సహించేది లేదు..
- కదం తొక్కిన కమల సైన్యం..

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** భారత ప్రధాని నరేంద్ర మోడీ దేశ రక్షణ కోసం అవలంబిస్తున్న తీరు, ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలిపిస్తూ దేశ ఔన్నత్యాన్ని చాటిచెప్పిన ప్రధాని నరేంద్ర మోడీ అడుగు జాడల్లో నడవడానికి భారతీయ జనతా పార్టీలో చేరానని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజ్ పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీలో చేరిన తర్వాత అచ్చంపేట గడ్డపై మొదటిసారిగా అడుగుపెట్టేందుకు బుధవారం వచ్చిన గువ్వల బాలరాజ్‌కు నీరాజనం పలుకుతూ స్వాగతించారు.గువ్వల బాలరాజ్‌తో బీసీకమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి,జిల్లా అధ్యక్షులు వేముల నరేంద్రరావు, రాష్ట్ర నాయకులు కట్ట సుధాకర్ రెడ్డిలు – మిగతా4లో..

# ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, ప్రభుత్వ సలహాదారు ఎ.పి. జితేందర్ రెడ్డి



జాతీయ జెండాను ఆవికరిస్తున్న ఏపీ జితేందర్ రెడ్డి

**గద్వాలటౌన్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవవేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, ప్రభుత్వ సలహాదారు (క్రీడా వ్యవహారాలు) ఎ.పి. జితేందర్ రెడ్డి పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘనస్వాగతం పలికారు. స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ తల్లి,తెలంగాణ అమర వీరుల చిత్త పటానికి పూలమాలలు వేశారు.అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎ.పి. జితేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజా పాలనదినోత్సవంగా నిర్వహిస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే అమలు చేయడం ప్రారంభించి,ప్రజలకు ఇచ్చిన హామీలను నిజం చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన రేషన్ కార్డుల పంపిణీని రాష్ట్రవ్యాప్తంగా 2024 జూలై 14న ప్రారంభించామని తెలిపారు. పదేళ్ల తరువాత మళ్లీ ప్రజల చేతిలోకి రేషన్ కార్డులు చేరడంతో రేషన్‌షాపుల వద్ద ఉత్సాహం నెలకొన్నదని అన్నారు. పేదల ఆహార భద్రతకు భరోసాగా నిలిచిన పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ స్ఫూర్తితో ఉగాది పండుగ నుంచే ప్రభుత్వం సన్నబియ్యం ఉచిత పంపిణీని ప్రారంభించిందని వివరించారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసి,48 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు. రైతు సంక్షేమం దిశగా ప్రభుత్వం విశేష కృషిచేస్తోందని పేర్కొన్నారు.202425 యాసంగి సీజనులో జిల్లాలో ఏర్పాటు చేసిన 75 కొనుగోలు కేంద్రాల ద్వారా 14,987 మంది రైతుల నుండి 95,378 మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేసి,221 కోట్ల 27 లక్షల రూపాయలు చెల్లించామని వివరించారు. సన్న రకం వరికి క్వింటాల్‌కు ..500 బోనస్ కింద జిల్లాలో 88,698 మెట్రిక్ టన్నుల వరికి 44 కోట్ల 34 లక్షల రూపాయలు రైతులఖాతాల్లో జమ చేశామని తెలిపారు. గృహజ్యోతి పథకం ద్వారా జిల్లాలో 9,96,562 కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందించగా,ప్రభుత్వం 25 కోట్ల 93 లక్షల 41 వేల రూపాయలు సబ్సిడీ ఇచ్చిందని తెలిపారు.మహాలక్ష్మి పథకం ద్వారా 95,434 కుటుంబాలకు ..500కే గ్యాస్ సిలిండర్ అందించి 8 కోట్ల 2 లక్షల 57 వేల రూపాయలు సబ్సిడీ అందజేసినట్లు తెలిపారు.రైతు రుణమాఫీ పథకంతో 58,113 మంది రైతుల పంట రుణాలను 513 కోట్ల 99 లక్షల రూపాయలు మాఫీ చేయడం ద్వారా రాష్ట్రం కొత్త చరిత్ర సృష్టించిందని పేర్కొన్నారు. ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు 12,000 రూపాయిలు సాయం అందిస్తూ,202526 వానాకాలం సీజనులో జిల్లాలో 1,69,299మంది రైతులఖాతాల్లో 268 కోట్ల84లక్షల రూపాయలు జమచేశామని తెలిపారు. ఆడబిడ్డలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం కల్పించడంతో జిల్లాలో ఇప్పటివరకు 3 కోట్లు 78 లక్షల 38వేల మహిళలు ప్రయోజనం పొందారని,దీని వల్ల వారికి 82 కోట్లు 47 లక్షల 89 వేల రూపాయల లబ్ధి చేకూరిందని అన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందజేస్తూ జిల్లాలో 59,505 పంపు సెట్లకు ఉచిత విద్యుత్ అందించామనీ,దీని కోసం సంవత్సరానికి 42కోట్ల 80లక్షల రూపాయలను సబ్సిడీగా చెల్లిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఒక్క ఏడాదిలోనే 4.5 లక్షల ఇళ్లు పూర్తిచేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 6,768 ఇందిరమ్మ ఇళ్లు మంజూరవగా 1,446 గృహాలు 14 కోట్లు 46 లక్షల రూపాయల – మిగతా4లో..

## స్వచ్ఛతా హీ సేవ పక్షోత్సవాల ప్రారంభం

**నారాయణపేట, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** జిల్లాలో స్వచ్ఛతా హీ సేవ పక్షోత్సవాలు ఈ పక్షోత్సవాలు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు ప్రతి గ్రామపంచాయతీలో నిర్వహించ నున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ స్వచ్ఛతా హీ సేవ పోస్టర్‌ను ఆవిష్కరించి స్వచ్ఛత ప్రతిజ్ఞలో పాల్గొన్నారు పక్షోత్సవాల సందర్భంగా గ్రామాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు ప్లాస్టిక్



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్

నిర్మూలన చెత్తాచెదారం తొలగింపు వంటి కార్యక్రమాలతో పాటు పంచాయతీ ఎం పి డబ్ల్యూ ఈవర్కర్లకు సఫాయి మిత్ర శివీర్ ద్వారా ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నారు. భారతదేశ వ్యాప్తంగా సెప్టెంబర్ 25న ఉదయం 8 గంటలకు ఏక్ దిన్ – ఏక్ ఘంటా ఏక్ సాత్ పేరుతో జాతీయ స్థాయి శ్రమదానం కార్యక్రమం జరగనుంది ప్రజలందరూ ప్రజాప్రతినిధులు అధికారులు ఒక గంటపాటు పాల్గొనాలని అధికారులు తెలిపారు. అక్టోబర్ 2న స్వచ్ఛ భారత్ దివస్‌తో ఈ పక్షోత్సవాలు ముగియనున్నాయి. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ అధికారి స్వచ్ఛ భారత్ మిషన్ జిల్లా మేనేజర్ మాలిక్ పాషా భార్గవ్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కాలనీ సమస్యలు పరిష్కరించండి

**తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కమీషనర్‌కు కాలనీవాసులు వినతిపత్రం అందజేత**

**పెబ్బేరు, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** పెబ్బేరు మున్సిపాలిటీ లోని నేషనల్ హైవే రోడ్డు పక్కన ఉన్న మున్సిపాలిటీకి చెందిన డబల్ బెడ్ కాలనీలో సమస్యలు తీష్ట వేశాయని వాటిని వెంటనే పరిష్కరించాలని కాలనీవాసులు, తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ కాలనీలో చెత్తా చెదారంతో నిండి పోయిందని, మురికి కాలువలు గాని, సిసి రోడ్లు గాని, అలాగే బాత్రూం సంపు నిండిపోయి, వర్షాకాలంలో మిద్దెల పైన వాటర్ లీకేజీ అయి భవనాలు తడిసి గోడలతో ప్రమాదం పొంచి ఉందని వర్షాకాలంలో చెత్తాచెదారంతో దోమలు రావడం వలన చాలా ఇబ్బందులకు గురవుతున్నామని త్వరగా డ్రైనేజీ సిసి రోడ్డు తాగునీరు సౌకర్యం చెత్తాచెదారం లేకుండా సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రామన్ గౌడ్, సితార వెంకటేశ్వర్లు, వాకిటి బాలరాజు, శ్రీహరి టైలర్, నాగేంద్రం, ఖాదర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు పండ్ల పంపిణీ

**ఉప్పునుంతల, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** మండలంలోని వెల్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జిల్లా స్థాయి 35వ సబ్ జూనియర్ కబడ్డీ పోటీలో ఎంపికైన క్రీడాకారులు మూడో రోజైన బుధవారం శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచు,ఎంపీటీసీ గున్నమోని లింగమయ్య యాదవ్ పండ్లను పంపిణీ చేశారు. అదేవిధంగా కబడ్డీ ఆట శిక్షణ పొందుతున్న క్రీడాకారులను ప్రోత్సహిస్తూ నాగర్ కర్నూల్ జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలంటూ ఆయన వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గున్నమోని లింగమయ్య యాదవ్, రాగి వేణుగోపాల్ రెడ్డితో పాటు పంచాయతీ కార్యదర్శి ఉమా శంకర్, వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్, రవి శేఖర్, జంగయ్య, రవీందర్, సురేందర్, గ్రామ యువకులు గుద్దటి బాలరాజు, సమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## పత్తి రైతుల కోసం మొబైల్ యాప్ విడుదల

**మండల వ్యవసాయ శాఖ అధికారి కొర్ర రమేష్**

**ఉప్పునుంతల,సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** భారతీయ కపాస్ నియామక సంస్థ రైతుల సౌకర్యార్థం కొత్త మొబైల్ యాప్‌ను విడుదల చేసినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి కొర్ర రమేష్ తెలిపారు. 2025,26 పంట సీజన్‌లో కనీస మద్దతు ధర కింద కపాస్ కొనుగోలు కోసం రైతులు తప్పనిసరిగా ఈ యాప్ ద్వారా నమోదు చేసుకోవాలని సంస్థ తెలిపింది.గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ ఐఓఎస్‌లో కపాస్ కిసాన్ పేరిట అందుబాటులో ఉన్న ఈమొబైల్‌యాప్ ద్వారా రైతులు సులభంగా నమోదు చేసుకోవచ్చని అన్నారు. రైతు పేరు కపాస్ కిసాన్ యాప్‌లో నమోదు చేయాలని, మొబైల్ నంబర్, ఆధార్ వివరాలు ఇవ్వాలని సూచించారు. సిసిఐ ద్వారా కనీస మద్దతు ధర కింద కపాస్ విక్రయానికి స్లిప్ బుక్ చేసుకోవచ్చునని, సిసిఐ అధికారులు రైతులకు విజ్ఞప్తి చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలకు కపాస్ విక్రయించాలనుకునే ప్రతి రైతు తప్పనిసరిగా ఈ యాప్‌లో నమోదు కావాలని ఆయన సూచించారు. కపాస్ కిసాన్ మొబైల్ యాప్ రైతులకు పారదర్శకంగా, సులభంగా కపాస్ అమ్మకాల ప్రక్రియను అందించ నున్నదని ఎంతో వివరించారు.

## కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

**సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ ఎన్ రమేష్**

**అమరచింత సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్‌ఎన్ రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం అమరచిత మున్సిపల్ కేంద్రంలోని మెట్మ రిసోర్స్ పర్సన్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సంఘాలలో విధులు నిర్వహిస్తున్న ఆర్పిలకు కనీస వేతన లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రాష్ట్ర కనీస వేతనాలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను హరించడానికి 29 చట్టాలను రద్దు చేయడానికి కుట్ర పన్నుతుందని వెంటనే విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా ఆర్పీలకు ఒకే రకమైన డ్రెస్ కోడ్ ఇవ్వాలని అలాగే ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను సాధించుకొనుటకు కార్మికులు ఐక్యంగా ఉండి పోరాడాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సిఐటియు నాయకులు, కాజా,సంగీత,రాజేశ్వరి, నాగమణి,సరళ,కమల, జ్యోతి, గోపాల్, శశికళ, శాదిక్, అనిత పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని చదవాలి

**ఆత్మకూర్ సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :** ప్రస్తుత సమాజంలో విద్యార్థిని విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని విద్యను కొనసాగిస్తేనే సత్ఫలితాలు సాధిస్తారని వనపర్తి జిల్లా విద్యాధికారి అంజయ్య సూచించారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నూతన విద్యార్థిని విద్యార్థులకు ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థినీ విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని చదవాలని తతనగుణంగా దినచర్య కార్యక్రమాన్ని తయారు చేసి లక్ష్యాలను సాధించాలని ఆయన సూచించారు. పోటీ ప్రపంచంలో తట్టుకుని నిలబడాలంటే విద్యాభివృద్ధికి ప్రభుత్వం తగిన ప్రోత్సాహం అందిస్తున్న విషయాన్ని గుర్తించి ప్రతి ఒక్కరూ ప్రయత్నించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సైదులు అధ్యక్షత వహించగా ఉపాధ్యాయ బృందం విశ్వేశ్వర్ తదితరులతో పాటుగా పలువురు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వయోజన విద్యకు ఉల్లాస్

**చదువు రాని మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం**

**నవాబుపేట, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** మహిళా సంఘాల్లో ఉన్న నిరక్షరాస్యులైన వయోజన మహిళలను అక్షరాస్యులుగా మార్చాలనే లక్ష్యంతో ఉల్లాస్ కార్యక్రమాన్ని మండల సెర్ప్ ఐకెపి అధికారుల సమక్షంలో ఉల్లాస్ కార్యక్రమాన్ని మండల పరిధిలోని రుద్రారం కాకర్లపాడు గ్రామంలో నిర్వహించిన ఉల్లాస్ కార్యక్రమంలో ఏపీఎం శ్రీహరి అన్నారు. మండల పరిధిలోని గ్రామాల లో ఉన్న నిరక్షరాస్యులుగా ఉన్న ప్రతీ మహిళా అక్షర జ్ఞానం కలిగి ఉండాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన ఈ పథకాన్ని ఐకెపి సెర్ప్ బాగస్వామ్యంతో ఈపథకాన్ని మహిళలకు అవగాహన కల్పించారని ఏపీఎం శ్రీహరి అన్నారు. దశల వారీగా అమలు చేసే ఉల్లాస్ పథకంలో ముందుగా మహిళా సంఘాల్లో నిరక్షరాస్యులను గుర్తించి అక్షరస్యులుగా చేయడంతో పాటు రెండో దశలో మధ్యలో బడి మానేసిన వారిని గుర్తించి ఓపెన్ స్కూల్ ద్వారా నేరుగా పదో తరగతితో పాటు వారి ఆసక్తిని బట్టి ఓపెన్ డిగ్రీ వరకు చదివించాలనేది ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శ్రీహరి రుద్రారం కాకర్లపాడు స్కూల్లో పాల్గొని పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. అలాగే మండల మహిళా సమైక్య సీసీలు రమాదేవి, కాంచన, బాల్‌రాజ్, రామాంజనేయులు, స్వర్ణలత, లక్ష్మయ్య వారి వారి క్లస్టర్లలో పాల్గొన్నారు.

## విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి:యంఈఓ

**చిన్నచింతకుంట, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** మండలంలో రెండురోజులుగా ఎస్‌జిఎఫ్ క్రీడల పోటీలను లాల్‌కోట జడ్పీ ఉన్నతపాఠశాలఆవరణలో విజయవంతంగా నిర్వహించారు.రెండు రోజులుగా మండలంలోని వివిధ పాఠశాలల చెందిన అండర్ 17,అండర్ 14 కబడ్డీ, వాలీబాల్ , ఖోఖో పోటీలలోక్రీడాకారులు ఎంతో చక్కనిప్రదర్శన ఇచ్చారు.ఈపోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఎస్‌జిఎఫ్ కన్వీనర్,మండలవిద్యాధికారి మురళీకృష్ణ మరియు ఎస్జీఎఫ్ నిర్వహణ కమిటీ ట్రోఫీలను బహుమతి ప్రధానం చేశారు. బాలికల విభాగంలో అండర్ 17 కబడ్డీ లోజెడ్పిహెచ్ఎస్ (లాల్ కోట), ప్రథమ బహుమతి,అండర్14 వాలీబాల్ పోటీలలో(లాల్‌కోట) ద్వితీయబహుమతులు సాధించారు.బాలురవిభాగంలో వాలీబాల్ పోటీలో జడ్పీ ఉన్నత పాఠశాల (వడ్డెమాన్) బాలికల విభాగంలో వాలీబాల్ పోటీలో కేజీబీవీ (సీసీకుంట) ప్రథమ బహుమతి సాధించారు. బాలుర విభాగంలో కబడ్డీ పోటీలో జడ్పి ఉన్నతపాఠశాల (బండర్‌పల్లి) ప్రథమ బహుమతి బాలికల విభాగంలో కేజీబీవీ (సీసీకుంట) విద్యార్థులు విజయం సాధించారు.విద్యాధికారి మురళికృష్ణ మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడల్లో విద్యార్థులు రాణించాలని కోరారు. క్రీడాకారులను వెలికి తీసేం దుకే ఇలాంటి పోటీలు ఎంతో దోహదపడతాయని తెలిపారు.ఈమండల స్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులను జిల్లా స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దుతామని ఆయన తెలిపారు. మండలస్థాయి ఎస్జీఎఫ్ క్రీడలను విజయవంతంగా నిర్వహించిన నిర్వాణ కమిటీ, వ్యాయామ ఉపాధ్యాయులు రాఘవేందర్, శ్రీనివాసులు,రాజు, చింతకుంట రాఘవేందర్,ప్రసన్న, మమతలను మండల విద్యాధికారి ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గంగయ్య, సి ఆర్పీవిజయసింహ, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం



జాతీయ జెండాను ఎగురవేస్తున్న కమిషనర్ నూరుల్ నజీబ్



జాతీయ జెండా ఎగురవేస్తున్న అధికారులు



జాతీయ జెండాను ఎగుర వేస్తున్న ఉప తహసీల్దార్

**భూత్పూర్,సెప్టెంబర్ 17,ప్రభాతవార్త :** తెలంగాణ విమోచనా దినోత్సవాన్ని తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవంగా పేర్కొంటూ బుధవారం భూత్పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు,ఆయా పాఠశాలలు,పలు పార్టీలు వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రభుత్వ కార్యాలయాలు,పాఠశాలల వద్ద అధికారులు,పార్టీల నేతలు జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలు జరిపారు.పట్టణ మున్సిపాలిటీ కార్యాలయంపై జాతీయ జెండాను కమిషనర్ నూరుల్ నజీబ్ ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నరేందర్,సూపరిన్‌టెండెంట్ నర్సింహులుతో పాటు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్,బోరింగ్ నర్సింహులు,గడ్డం ఎల్లప్పతో పాటు బీఆర్ఎస్ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,తూము శ్రీనివాస్‌రెడ్డి,టి మురళిధర్‌గౌడ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.అలాగే పీఏసీఎస్ కార్యాలయం,పీహెచ్‌సీ , ఠాగూర్ మెమోరియల్ స్కూల్ వద్ద , సిద్దయ్యపల్లి పీఎస్‌లో..బీజేపీ ,బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండాను ఎగురవేశారు.

**శ్రీరంగాపూర్‌లో..**

**శ్రీరంగాపూర్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా శ్రీరంగాపూర్ తహసిల్దార్ కార్యాలయం నందు తహసిల్దార్ రాజు, ఎంపీడీవో ఆఫీస్‌లో ఈఓఆర్‌డి రాజు, శ్రీరంగాపూర్ గ్రామ పంచాయతీలో పంచాయతీ సెక్రెటరీ సహదేవుడు జెండా ఎగరవేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల తహసీల్దార్ రాజు, ఆర్ఐ రాధాకృష్ణ, వారి సిబ్బంది, మాజీ జెడ్పిటిసి రాజేంద్రప్రసాద్ యాదవ్, శ్రీరంగాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, సింగిల్ విండో అధ్యక్షులు జగన్నాథం నాయుడు, బహుజన రమేష్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

**ఉప్పునుంతలలో..**

**ఉప్పునుంతల, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజా ప్రభుత్వ దినోత్సవ సందర్భంగా బుధవారం మండలంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల వద్ద జాతీయ జెండా ఎగురవేశారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉప తహసీల్దార్ పరుష్ నాయక్, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపిడిఓ మోహన్ లాల్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై వెంకట్ రెడ్డి, ఎమ్మార్సీ వద్ద ఎంఈఓ చంద్ర శేఖర్, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (సింగిల్ విండో) కార్యాలయం వద్ద డిసిసిబి డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ సత్తు భూపాల్ రావు, రైతు వేదిక వద్ద మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్, గ్రామపంచాయతీ వద్ద గ్రామ ప్రత్యేకాధికారి ఎంపిడిఓ మోహన్ లాల్, ఐకెపి కార్యాలయం వద్ద ఏపీఎం బాలచందర్, సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్య అధికారిణి డా. స్వప్న, పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద నాగర్ కర్నూల్ జిల్లా హెచ్‌ఎంల సంఘం జిల్లా అధ్యక్షులు జటప్రోలు శ్రీనివాస్ రెడ్డిలు జాతీయ జెండాను ఎగురవేశారు. అదేవిధంగా అన్నిగ్రామాలలో పంచాయతీ కార్యాలయాల వద్ద గ్రామ ప్రత్యేక అధికారులు,అన్ని రైతువేదికల వద్ద మండల విస్తీర్ణ అధికారులు, జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, సింగిల్ విండో సిఈఓ కొత్తరవీందర్ రావు, ఏఎస్సై బ్రహ్మయ్య, ఉప్పునుంతల పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, ఐకెపి సీసీలు, వైద్య సిబ్బంది, పోలీస్ శాఖ సిబ్బంది,అన్ని శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

**ఆత్మకూర్‌లో..**

**ఆత్మకూర్ సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణ విలీన దినోత్సవాన్ని వక్రీకరిస్తూ చరిత్రను ప్రజలకు వక్రీకరించడాన్ని ప్రజలు ఎప్పటికీ క్షమించాలని సిపిఐ వనపర్తి జిల్లా కార్యదర్శి విజయరాములు అన్నారు. సెప్టెంబర్ 17న నైజాం ప్రజాకారులు భారత ప్రభుత్వంలో విలీనమైన దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం రోజు మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని సిపిఐ నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ విలీన దినోత్సవం వాస్తవాలు ప్రజలకు తెలియకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రెండు మతాల మధ్య జరిగిన ఘర్షణగా వక్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నాలు చేస్తున్న విషయాన్ని సిపిఐ ముక్తకంఠంతో వ్యతిరేకించడమే కాకుండా ప్రజలను చైతన్య పరిచేందుకు విలీన దినోత్సవ వారోత్సవాలను నిరాకాటంగా కొనసాగిస్తున్నట్లుగా ఆయన తెలిపారు. ఇప్పటికైనా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణ విలీన దినోత్సవానికి సంబంధించి వాస్తవాలను ప్రజలకు తెలియపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో తగిన విధంగా బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమానికి మండల సిపిఐకార్యదర్శి లక్షీ ్మనారాయణ శెట్టి అధ్యక్ష త వహించగా సిపిఐ నాయకులు భరత్ అబ్రహం,కుతుబ్‌లతో పాటుగా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**గద్వాలలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో..**

**గద్వాల టౌన్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** తెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిబాసు హనుమంతు నాయుడు,మాజీమున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్‌లు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... నియోజకవర్గ ప్రజలందరికీ తెలంగాణ విలీన దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.కుల మతాలకు అతీతంగా ఎంతో మంది నాటి రాజ్య హింసకు వ్యతిరేఖంగా పోరాడితే, విధిలేని పరిస్థితుల్లో నిజాం రాజు హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేశారన్నారు. భూస్వాములు,నిజాములకు వ్యతిరేకంగా వీరోచితంగా చేసిన పోరాట ఫలితంగా హైదరాబాద్ రాజ్యం భారత దేశంలో అంతర్భాగమైందని,ఆరోజు సెప్టెంబర్ 17 తేదీన వేడుకలు జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో చక్రధర్ రావు,వెంకటేశ్వర రెడ్డి,రాజారెడ్డి,ఆతుకూరి రెహమాన్,కోటేశ్, మహేష్,జనార్దన్,రంజిత్,వెంకటేష్ నాయుడు,చక్రిధర్ రెడ్డి,గంజిపేట రాజు,డి.శేఖర్ నాయుడు,శ్రీరాములు, బి.రామచంద్ర,క్రాంతి, చింతలకుంట సురేష్ శెట్టి,నాగరాజు,సలన్న,కేశవ,పచర్ల శ్రీనివాసులు,వెంకటేష్, బిఆర్‌యస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ఊట్కూర్‌లో..**

**ఊట్కూర్,సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** తెలంగాణ చరిత్రలో 1948 సెప్టెంబర్ 17 ఒక మైలురాయి. దశాబ్దాల పాటు హైదరా బాద్ రాష్ట్రంలో కొనసాగిన నిరంకుశ రాచరిక పాలనకు ఈ రోజుతో తెరపడింది. స్వాతంత్రం వచ్చినా, హైదరాబాద్ రాష్ట్రం భారత సమాఖ్యలో కలిసేందుకు అంగీకరించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అణచివేతకు వ్యతిరేకంగా ప్రజలు విప్లవాత్మకంగా లేచిన నేపథ్యంలో, భారత ప్రభుత్వం "పోలీస్ యాక్షన్" పేరుతో సైనిక చర్య చేపట్టి, 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ రాష్ట్రాన్ని భారతదేశంలో విలీనం చేసింది.ఈ చారిత్రక పరిణామం తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛను, ప్రజాస్వామ్య పథంలో నడిచే అవకాశం కల్పించింది. అప్పటి నుండి ఈ రోజును ప్రజాపాలన దినోత్సవంగా జరుపుకుంటూ స్వరాజ్యానికి సంకల్పాన్ని మరల గుర్తుచేసుకుంటున్నారు.ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ఊట్కూర్ పట్టణంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో ఎంపీడీఓ ధనుంజయ గౌడ్, తహసిల్దార్ చింత రవి, గ్రామ పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసులు, ప్రభుత్వ సిబ్బంది, గ్రామ పెద్దలు, మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోరం మహేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గోపాల్ రెడ్డి, బసిరెడ్డి, దత్తు, జగదీష్ గౌడ్, రఘు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**ఇటిక్యాలలో..**

**ఇటిక్యాల సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :** 1947 ఆగస్టు 15న బ్రిటిష్ పాలన నుండి దేశ ప్రజలకు విముక్తి కలిగింది కానీ తెలంగాణ ప్రజలకు నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి కలగలేదని కానీ ఆనాటి భారత అంతర్గత మంత్రి హోమ్ మినిస్టర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ సహకారంతో ఆపరేషన్ పోలో ద్వారా నిజాం నిరంకుశ పాలన నుండి 1948 సెప్టెంబర్ 17వ తేదీ న తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగిందని దీంతో తెలంగాణఖి స్వతంత్ర భారతదేశంలో విలీనమైన రోజు అని నేడు తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని 10వ బెటాలియన్ కమాండెంట్ జయరాజు ఇటిక్యాల తాహసిల్దార్ వీరభద్రప్ప గుర్తు చేశారు. ప్రభుత్వ ఆదేశంమేరకు ప్రజాపాలన దినోత్సవంలో భాగంగా బుధవారం 10వ బెటాలియన్‌లో కమాండెంట్ జయరాజు. ఇటిక్యాల. ఎర్రవల్లి తహసీల్దార్ కార్యాలయాలలో తాహసిల్దార్‌లు వీరభద్రప్ప. నరేష్. ఇటిక్యాల.ఎర్రవల్లి.మండలపరిషత్ కార్యాలయాలలో ఎంపీడీవోలు మహమ్మద్ అజార్ మొహియుద్దీన్. అబ్దుల్ సయ్యద్ ఖాన్. సింగిల్ విండో సొసైటీలో చైర్మన్ రంగారెడ్డి. వ్యవసాయ కార్యాలయంలో ఏవో రవికుమార్. వెలుగు కార్యాలయంలో ఇన్చార్జి ఏటీఎం



పదవ బెటాలియన్‌లో జెండాను ఎగురవేసిన కమాండెంట్ జయరాజు





జెండావిష్కరణ చేస్తున్న దృశ్యం



జాతీయ జెండాకు వందనం చేస్తున్న తాసిల్దార్ తదితరులు

సలోని. ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ రాధిక. పోలీస్ స్టేషన్లో ఎస్సై రవి.అలాగే గ్రామపంచాయతీలలో మరియు అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు జాతీయ జెండాలను ఎగురవేశారు..

**నవాబుపేటలో..**

**నవాబుపేట, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని తాసిల్దార్ మరియు పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజాపాలన దినోత్సవం అట్టహాసంగా జరుపుకున్నారు. పోలీస్ స్టేషన్లో ఎస్సై విక్రం మండల రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ శ్రీనివాస్ వ్యవసాయ కార్యాలయంలో ఏవో కృష్ణ కిషోర్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జయరాం నాయక్, మండల అధికారులు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు.

**దేవరకద్రలో..**

**దేవరకద్ర, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** దేవరకద్ర మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయం మండల పరిషత్ కార్యాలయంలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది.ఈసందర్భంగా ఇంచార్జ్ తాహసిల్దార్ దీపిక, ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజా స్వామ్యం విలువలు, ప్రజాపాలన దినోత్సవం ప్రత్యేకతను వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

**చిన్నచింతకుంటలో..**

**చిన్నచింతకుంట, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** రజాకార్లను తరిమి కొట్టి తెలంగాణ హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిన సెప్టెంబర్ 17న కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా మండలంలోని ఆయా ప్రభుత్వ కార్యాలయంలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఎల్లన్న, ఆయా ప్రభుత్వ కార్యాలయాలలో ఆయా శాఖల అధికారులు గ్రామ సచివాలయాల ముంగిట పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాలను ఎగరవేశారు.



జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న బిఆర్ యస్ నాయకులు



ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొన్న అధికారులు



జాతీయ జెండాను ఎగురవేస్తున్న తాహసిల్దార్ వీరభద్రప్ప

## దసరా శరన్నవరాత్రులు ఘనంగా నిర్వహించాలి : కలెక్టర్ సంతోష్

**గద్వాలటౌన్, సెప్టెంబర్17, ప్రభాతవార్త:** దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను జోగులాంబ సన్నిధిలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో దసరా శరన్నవరాత్రి 2025 మహోత్సవాల సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 22వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు నిర్వహించే దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అన్ని ఏర్పాట్లు పూర్తిచేసుకుని భక్తులకు అసౌకర్యం కలగకుండా ఘనంగా నిర్వహించాలన్నారు. దైవదర్శనానికి వచ్చే విఐపిల ప్రోటోకాల్ విషయంలో సమస్యలు రాకుండా పూర్తి జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. వేడుకలకు వచ్చే భక్తులకు తాగునీటిని మిషన్ భగీరథ అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రసాద్ స్కీం భవనంలో నీటి కొరత తలెత్తకుండా ఏర్పాట్లను



శరన్నవరాత్రుల ఏర్పాట్ల పై అధికారులకు ఆదేశాలను జారీ చేస్తున్న కలెక్టర్ సంతోష్

పర్యవేక్షించాలని సూచించారు. పారిశుధ్య పనులను పకడ్బందీగా చేపట్టి దేవాలయ ప్రాంగణాన్ని, ఘాట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మునిసిపల్ అధికారుల్ని ఆదేశించారు. హైదరాబాద్ నుండి అలంపూర్ వరకు అవసరం మేరకు బస్సులను పెంచాలని, అలంపూర్ నుండి దేవస్థానం వరకు లోకల్ ట్రిప్పులు పెంచాలని సూచించారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందున ఎస్‌డిఆర్ఎఫ్,ఫైర్ సేఫ్టీ వారు పూర్తిగా అప్రమత్తంగా ఉండి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, వాహనాల రద్దీని నియంత్రించేందుకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. అత్యవసర సమయాలలో వైద్య సేవలు అందించే విధంగా మెడికల్‌క్యాంపు,ఒక అంబులెన్స్‌ను ఏర్పాటు చేయాలని, విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా నిరంతర విద్యుత్తు సరఫరాకు చర్యలు చేపట్టాలని సూచించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈసమావేశంలో ఆర్డీవో అలివేలు, దేవాలయశాఖ ఈఓ దీప్తి,మిషన్‌భగీరథ ఏంట్రా, గ్రిడ్‌ఈఈలు శ్రీధర్‌రెడ్డి,పరమేశ్వరి,ఆర్ అండ్‌బి ఈఈ ప్రగతి,జిల్లా ఇరిగేషన్ అధికారి శ్రీనివాసరావు, వైద్య, ఫైర్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి వేడుకలు

**ఉప్పునుంతల, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో బుధవారం జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అంతకముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సోదరులు కపిలవాయి లక్ష్మీపతి, ఉప్పునుంతల వెంకటాచారి, కపిలవాయి శ్రీనివాసులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడిలో పలకలు, ప్లేట్లు పంపిణీ

**అమరచింత సెప్టెంబర్ 17,ప్రభాతవార్త:** అమరచింత మున్సిపల్ కేంద్రంలోని తొమ్మిదోవార్డులో ఉన్నఅంగన్వాడి కేంద్రంలో చదువుతున్న చిన్నారులకు బిజెపి సీనియర్ నాయకులు దుబాయ్ వెంకటేశ్వర్ రెడ్డి చిన్నారులకు పలకలు, ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దుబాయ్ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదిన వేడుకలు సందర్భంగా అంగన్వాడి చిన్నారులకు నా వంతు సహాయం చేయడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణలో అంగన్వాడి కేంద్రాల లో చిన్నారులకు విద్య బుద్ధులు నేర్పుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రఘురామిరెడ్డి, మంగ అనిల్, మాల రామ్మూర్తి, అజయ్, కురువ మహేష్, భరత్, హరిందర్ రెడ్డి, వంశి, అంగన్వాడీ టీచర్ తో పాటు చిన్నారులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఎంపీ డీకే అరుణ

## ప్రతి మహిళ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి

● మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ

**బాలానగర్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** బాలానగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో బుధవారం "స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్" హెల్త్ క్యాంపును ఎంపీ డీకే అరుణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉండాలని, మహిళ ఆరోగ్యమే కుటుంబ ఆరోగ్యం అని, అందుకే ప్రధానమంత్రి జన్మదినం సందర్భంగా బుధవారం నుండి అక్టోబర్ 2వతేదీ వరకు15 రోజులపాటు భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాలలో వివిధ స్వల్ప, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న మహిళలు ఉచిత క్యాంపులో పరీక్షలు చేయించుకుని, ఉచిత వైద్యం పొందాలని సూచించారు. మహిళలు పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకుంటే అనారోగ్యం బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారన్నారు. అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీ మహిళలకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నామన్నారు. మధ్యప్రదేశ్ లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన వీడియో కాన్ఫరెన్స్‌ను ఎంపీ డీకే అరుణ, వైద్యులు, బీజేపీ నాయకులు ఆసక్తిగా వీక్షించారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలను వైద్యుల్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా భారీ కేక్ కట్ చేసి పలువురికి పంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, జడ్చర్లనియోజకవర్గం బీజేపీ కన్వీనర్‌పూలమోని నరసింహులు, మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు గోపాల్ నాయక్, ఉపాధ్యక్షులు శ్రీను, బాలానగర్ మాజీ సర్పంచ్ సాటి శ్రీనివాస్ యాదవ్, వైద్య సిబ్బంది, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## క్రీడలపర్తిగా మారనున్న వనపర్తి

● వనపర్తి జిల్లా కేంద్రంలో క్రీడా పాఠశాల నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

● వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** విద్యాపర్తిగా పేరెన్నిక గన్న వనపర్తి జిల్లా కేంద్రం రానున్న కాలంలో క్రీడల పర్తిగా గుర్తింపు పొందనుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో అన్నారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరిలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనరెడ్డితో కలిసివనపర్తి శాసనసభ్యులు సంయుక్త అభ్యర్థనకు స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వనపర్తి జిల్లా కేంద్రంలో స్పోర్ట్స్ స్కూల్ నిర్మాణానికి పరిపాలన అనుమతులు జారీ చేశారని వారు తెలిపారు. పట్టణంలోని శ్రీనివాసపురం శివారు 55వ సర్వేనెంబర్‌లోని 25 ఎకరాలలో మొదటి విడత రూ. 57కోట్లతో నిర్మించే క్రీడ పాఠశాల వనపర్తి కీర్తి కిరీటంలో కలికితురాయిగా నిలిచిపోతుందన్నారు. ప్రస్తుతం ఈ పాఠశాలను తాత్కాలికంగా నర్సింగాయపల్లి పీజీ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ క్రీడా పాఠశాల మంజూరికి సహకరించిన, ఇంచార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ,జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా. మల్లురవికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటు కోసం అంగన్వాడి టీచర్లు కృషి చేయాలి : ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**ఖిల్లాగణపురం సెప్టెంబర్17, ప్రభాతవార్త:** ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటు కోసం అంగన్వాడి టీచర్లు కృషి చేయాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్లలో పోషణ మాసం అనే ప్రత్యేక కార్యక్రమానికి ఆయన పాల్గొని ప్రసంగించారు. స్థానికంగా లభించే పౌష్టిక ఆహారం పై అవగాహన కల్పించడమే కాకుండా పౌష్టికాహారం లోపం వల్ల జరిగే అనర్థాలను మహిళలకు తెలియజేయాలన్నదే పోషణ మాసం ప్రధాన ఉద్దేశం అని జిల్లా కలెక్టర్ ఆదర్శం సురభితో కలిసి తెలియజేశారు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు పోషణ మాసం అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో మహిళలు పిల్లలకు స్థానికంగా లభించే ఆహార పదార్థాల్లో పౌష్టికాహారం ఎందులో ఉంటాయి పౌష్టిక ఆహారం తీసుకోవడం వల్ల జరిగే లాభాలు ఏమిటి పౌష్టిక ఆహారం తీసుకోకపోవడం వల్ల గర్భిణీలు పిల్లలు మహిళలపై ఎలాంటి ప్రభావాలు పడతాయి అనే విషయాలను అంగన్వాడీ కార్యకర్తలు అవగాహన కల్పించాలన్నారు ఈ నెలరోజులు పౌష్టికాహారం పై అవగాహన కార్యక్రమాలుఒక షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పిల్లలు మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయని ప్రభుత్వం ద్వారా చేపడుతున్న కార్యక్రమాలనువిజయవంతం చేయాల్సిన బాధ్యత సంబంధిత అధికారులు సిబ్బందిపై ఉందని సూచించారు. ప్రభుత్వం ద్వారా అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలకు ఒక్కొక్కరికి రెండేసి చొప్పున ఉచితంగా అందిస్తున్న చీరలను కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి పంపిణీ చేశారు తొందర్లోనే మహిళాసంఘాల సభ్యులందరికీ బతుకమ్మ పండుగ చీరలను కూడా పంపిణీ చేయనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి సుధారాణి సిడిపిఓ సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్లు మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కల్గిస్తాయి

**లింగాల, సెప్టెంబరు17 ప్రభాతవార్త:** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని కలిగిస్తాయని ఎంఈఓ బషీర్ అహ్మద్ అన్నారు. బుధవారం లింగాల మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల క్రీడా మైదానంలో 69 వ ఎస్జీఫ్ క్రీడలు ప్రారంభించారు. ఈ క్రీడల్లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఖో,ఖో, వాలీబాల్, కబడ్డీ అండర్ 14, అండర్ 17 క్రీడలకు బాలబాలికలకు ఉత్సాహంగా పాల్గొని ఆడారు. అనంతరం ఎంఈఓ బషీర్ అహ్మద్, జిల్లా ఎస్జీఫ్ సెక్రటరీ పాండు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై మకువచూపాలన్నారు. పట్టుదలఉంటే ఏదైనా సాధించవచ్చు అని పేర్కొన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని అన్నారు. మండల స్థాయి నుంచి 60 మంది విద్యార్థినీ విద్యార్థులు క్రీడలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ క్రీడల్లో ఎంఈఓ బషీర్ అహ్మద్, జిల్లా ఎస్జిఎఫ్ సెక్రటరీ పాండు,గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, అంబటిపల్లి జిహెచ్ఎం నిరంజన్, ఎంపీడీవో చంద్రశేఖర్, పిడి వెంకటేశ్వర్లు, కేజీబీవీ ఎస్ఓ శారద, పిడి వసంత్ కుమార్ యాదవ్, పిఈటి పద్మ, పిడి నరేందర్,పిడి సూర్యనారాయణ, ఆంజనేయులు పాల్గొన్నారు.

## స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలి

**అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి. యాదగిరి**

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలి పత్తికి క్వింటాలుకు రూ. 10075ల మద్దతు ధర నిర్ణయించాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.యాదగిరి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్లో అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకెఎస్ నారాయణపేట డివిజన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రైతులు పండిస్తున్నటువంటి పంటలకు కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం స్వామినాథ సిఫారసులననుసరించి రైతులు పెట్టిన పెట్టుబడి పై 50 శాతం కలిపి( 2+50 )ధర నిర్ణయించాలన్నారు. రైతులు పంట వేసిన నాటి నుండి అతివృష్టి అనావృష్టిలకు, చీడపీడలకు, అడవి జంతువుల బారి నుండి కాపాడి చేతికి వచ్చిన పంటను మార్కెట్లో అమ్మబోతే అడవి కొనబోతే కొరివి అనే చందంగా రైతు పరిస్థితి మారింది అన్నారు. కేంద్రంలోఅధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అమెరికా సామ్రాజ్యవాద దేశాల మార్కెట్ మాయాజాలంలో పడి పరస్పర ఒప్పందంలో భాగంగా పత్తిపై ఉన్న 11 సుంకాన్ని రద్దుచేసి దేశంలో పత్తి పండిస్తున్న రైతాంగానికి గుదిబండగా మారిందన్నారు. సుంకం ఎత్తివేతను ఉపసంహరించుకొని పత్తికి క్వింటాలుకు రూ. 10075ల ధర నిర్ణయించి కాటన్ కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేయాలన్నారు. లేనియెడల దేశవ్యాప్తంగా రైతాంగ ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో నాయకులు నర్సింలు, నారాయణ,బాలకృష్ణ,సుభాష్, తాయప్ప, కనుకప్ప, ఆశప్ప మల్లేష్ తదితరులు ఉన్నారు.

## సామాజిక న్యాయం.. రాజ్యాధికారం సాధనే లక్ష్యం

**వెల్దండ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** దశాబ్ద కాలంగా లంబాడి, బంజారాల మనుగడ సాధనకై పోరాడుతున్న సంఘం సేవాలాల్ సేన సామాజిక న్యాయం రాజాధికారం సాధనే లక్ష్యమని రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు నాయుడు అన్నారు. మండల కేంద్రంలోని హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారి బస్టాండు ఆవరణలో బుధవారం సేవాలాల్ సేన ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు నాయుడు, జిల్లా అధ్యక్షులు వద్యవత్ లక్ష్మణ్‌నాయక్ జెండాను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ లంబాడి ప్రజలకు జరుగుతున్న అన్యాయాలు అక్రమాలపై అలుపెరుగని పోరాటం చేస్తూ ఎన్నో సమస్యలను పరిష్కరించిందని గిరిజన బిడ్డలు రాజకీయంగా ఆర్థికంగా తో పాటు అన్ని రంగాలలో ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రేఖ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు మోతిలాల్ నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, పుల్లయ్య, శ్రీనివాస్ యాదవ్, గిరిజన నాయకులు హనుమంతునాయక్, విమల్ నాయక్, లాలూ నాయక్, జయరాం నాయక్, శ్రీను నాయక్, గోపాల్ నాయక్ తదితరులు ఉన్నారు.

# చరిత్రలో సెప్టెంబర్ 17కు ఒక విశిష్టత ఉంది

■ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంది

■ శాసనమండలి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి





జాతీయ పతాకానికి వందనం తెలుపుతున్న ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబరు17 ప్రభాతవార్త:** చరిత్రలో 1948 సెప్టెంబర్ 17వ తేదీకి ఒక విశిష్టత ఉందని,78 సంవత్సరాల క్రితం ఇదే రోజున మన తెలంగాణ ప్రాంతం భారతదేశంలో అంతర్భాగమైందని శాసనమండలి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం వనపర్తి జిల్లాలోని ఐడిఓ సి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలకు పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డికి పోలీస్‌శాఖ ద్వారా ఇచ్చిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరంవివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన లక్ష్యాల పై ప్రగతి నివేదికను చదివి వినిపించారు. వేదికపై జిల్లా కలెక్టర్ ఆదర్శ్‌సురభి,ఎస్పీ గిరిధర్‌రావుల, వనపర్తి శాసన సభ్యులు తుడి మేఘా రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, డీఎస్పీ వెంకటేశ్వర రావు ఉన్నారు. పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మనరాష్ట్రం రాచరిక పరిపాలన నుండి ప్రజాస్వామ్య దశలోకి పరివర్తన చెందిందని, అందుకే ఈ రోజున తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత 555 సంస్థానాలు ఇండియన్ యునియన్‌లో కలిశాయి, హైదరాబాద్ సంస్థానం మాత్రం స్వతంత్ర రాజ్యాంగ ఉండేందుకు నిర్ణయించుకుందన్నారు. ఈ ప్రాంత ప్రజల మేరకు భారత ప్రభుత్వం "ఆపరేషన్ పోలో" చర్య ద్వారా సెప్టెంబర్ 17, 1948న తెలంగాణ ప్రాంతాన్ని ఇండియన్ యునియన్ లో భాగం చేసిందన్నారు. ఈ నేపధ్యంలో తెలంగాణలో ప్రజా పాలన దినోత్సవ వేడుకను ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు. భగవాన్ శ్రీవిరాట్ విశ్వకర్మ చేతివృత్తులకు ఆద్యుడుభగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ చేతివృత్తులకు ఆద్యుడనిశాసనమండలి చీఫ్‌విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ ఆవరణలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలకు శాసనమండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైభగవాన్ శ్రీవిరాట్ విశ్వకర్మ చిత్రపటానికి పూలు వేసి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా ఎస్పీ గిరిధర్ రావుల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ చేతివృత్తులకు ఆద్యుడని అన్నారు. హిందూ పురాణాల ప్రకారం ఋగ్వేదంలో, కృష్ణ యజుర్వేదంలో సృష్టి కర్తగా విశ్వకర్మను పరిగణిస్తారని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, జిల్లా అధికారులు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, బ్రహ్మచారి, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మహిళ ఆరోగ్యమే కుటుంబ సమాజ ఆరోగ్యం

■ నారాయణ పేట ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణికారెడ్డి



మాట్లాడుతున్న నారాయణ పేట ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణికారెడ్డి

**నారాయణ పేట, సెప్టెంబరు17 ప్రభాతవార్త:** మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆ తర్వాత సమాజం కూడా ఆరోగ్యంగా ఉంటుందని నారాయణపేట ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణికా రెడ్డి అభిప్రాయపడ్డారు. నారాయణపేట మండలం అప్పక్‌పల్లి గ్రామ శివారులోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో జాతీయ కార్యక్రమం స్వస్థ్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌ను ఎమ్మెల్యే డా. పర్ణికారెడ్డి, ఏడిసి సంచిత్ గంగ్వార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె. జయచంద్ర మోహన్, అదనపు జిల్లా కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వార్ల విజయకుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం శక్తివంతంగా ఉంటుంది. ఈ దృష్ట్యా మహిళలు చిన్నపిల్లల కోసం ప్రత్యేకంగాఈ హెల్త్ క్యాంపులు ప్రారంభించబడ్డాయి అని తెలిపారు. జిల్లాలోని ప్రతి మండల కేంద్రం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో 2025 సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు 12 రోజులపాటు స్పెషలైజ్డ్ వైద్యుల ద్వారా ఉచిత ఆరోగ్య శిబిరాలు కొనసాగనున్నాయి. మహిళలు పిల్లలు ఈ అవకాశాన్నివిస్తృతంగా వినియోగించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి, గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. సంపత్ కుమార్, మెడికల్ కాలేజీ విద్యార్థులు ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ పిల్లలకు పోషణతో పాటు దృఢమైన విద్య బోధన చేయాలి

గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

**గద్వాల టౌన్ సెప్టెంబర్17 , ప్రభాతవార్త :** అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల పోషణతో పాటు విద్యా పునాదులు దృఢంగా ఉండేలా విద్య బోధన చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బాల రక్షణ భవనంలో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన .. పోషన్ భీ పడాయి భీ శిక్షణ తరగతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లల భవిష్యత్తు పునాది అంగన్వాడి కేంద్రాల ద్వారానే నిర్మితమవుతుందని, శిశువు జననం తర్వాత మొదటి వెయ్యి రోజులు గోల్డెన్ డేస్ అని అన్నారు. మూడు సంవత్సరాల వయసు వరకు పిల్లల మెదడు వికాసం వేగంగా ఉంటుందని, ఈ సమయంలో సరైన పోషకాహారం, నాణ్యమైన విద్యానుఅందిస్తే వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని అన్నారు. పిల్లలకు పౌష్టికాహారంతో పాటు సరైన విద్య అందేలా చూడాలని, ప్రత్యేకంగా, సామ్,మామ్, స్టంటింగ్ సమస్యలు ఉన్న పిల్లలను గుర్తించి, వారికి సరైన పోషకాహారాన్ని అందించి సమస్యలు రాకుండా చూడాలని ఆదేశించారు. తల్లి దండ్రులకు పౌష్టికాహార ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలన్నారు. తల్లిగర్భం దాల్చిన అప్పటి నుండి ప్రసవానతరం, పిల్లలు 6 సంవత్సరాల వరకు ప్రతి అంశంలో అంగన్వాడి సిబ్బంది శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రతి కార్యక్రమాన్ని యాప్‌లో నమోదు చేయాలని, ట్రైనింగ్‌లో నేర్చుకున్న ప్రతి అంశాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ కార్యకలాపాలనుపరిశీలించారు. ఏమైనా మిస్సింగ్ పిల్లలు,అనాథ పిల్లలు,బాల్య వివాహాల సంబంధిత కేసులు వచ్చినప్పుడల్లా హెల్ప్‌లైన్ సిబ్బంది తక్షణమేచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సునంద, డిసిపిఓ నర్సింహులు,అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## తెగని ఇసుక పంచాయితీ

ట్రాక్టర్లను అడ్డుకున్న కురుమూర్తి గ్రామ వాసులు



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై

**చిన్న చింతకుంట, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** మండలంలోని కురుమూర్తి, అమ్మాపూర్ గ్రామాల మధ్య ఇసుక పంచాయతీ పరిష్కారం కావడం లేదు. బుధవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికై అమ్మపూర్ గ్రామస్తులు ట్రాక్టర్లతో కురుమూర్తి గ్రామ శివారులోను ఊక చెట్టు వాగులోకి వెళ్ళగా కురుమూర్తి గ్రామస్తులు అడ్డుకొని వెనక్కి పంపారు. దీంతో అమ్మపూర్ గ్రామస్తులు తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి తహసిల్దార్ ఎల్లన్నకు ఫిర్యాదు చేశారు. ఇందిరమ్మ ఇండ్లనిర్మాణానికి గానుకురుమూర్తి గ్రామ సమీపంలోని వాగు నుండి ఇసుకను వాడుకోవాలని అనుమతులు ఇచ్చిన కురుమూర్తి గ్రామస్తులు అడ్డుకోవడం సరైనది కాదని అమ్మపూర్ గ్రామస్తులు తహసిల్దార్‌కు వివరించారు. తహసిల్దార్, ఎస్సై రామ్‌లాల్ నాయక్ కురుమూర్తి గ్రామానికి వెళ్లి ఇరు గ్రామాలతో చర్చలు జరిపారు. అమ్మపూర్‌లోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక ఇవ్వాలని కురుమూర్తి గ్రామస్తులను అధికారులు తెలుపగా అమ్మాపూర్ గ్రామంలో ఇండ్ల నిర్మాణానికి, అభివృద్ధి పనులకు ఇసుకను ఇస్తామని కానీ ఈ సాకుతో ఇతర ప్రాంతాలకు ఇసుకను తరలిస్తున్నారని అందుకే మా గ్రామం ఇసుకను ఇవ్వడం లేదని కురుమూర్తి గ్రామస్తులు అధికారులకు వివరించారు. ట్రాక్టర్ల ద్వారా కాకుండా ఎడ్లబండ్లతో ఇసుకను తీసుకెళ్లాలని కురుమూర్తి గ్రామస్తులు అధికారులకు తెలుపగా దీంతో అమ్మాపూర్ గ్రామస్తులు సమావేశం నుంచి వెళ్ళిపోగా ఇసుక పంచాయతీ పరిష్కారం అవుతుందా అని పలువురు చర్చించుకుంటున్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కార్మికుల సహకారం ఎంతో అవసరం

**ఊట్కూర్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** ఊట్కూర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులపై ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా లేబర్ ఆఫీసర్ మహేష్ కుమార్, ఎంపీడీఓ ధనంజయ గౌడ్, సీఐ రాంలాల్, ఎస్.ఐ రమేష్, సిపిఐ పార్టీ అధ్యక్షులు చెన్నప్పతో పాటు భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ధనంజయ గౌడ్ మాట్లాడుతూ - ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం వల్ల గృహరహితులకు ఆశ్రయం లభిస్తోందని, ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి భవన నిర్మాణ కార్మికుల సహకారం ఎంతో అవసరం అని పేర్కొన్నారు. కార్మికులు నిబద్ధతతో పనిచేస్తే మాత్రమే పేదలకు అందిస్తున్న ఈ గృహ పథకం సమయానికి పూర్తి అవుతుందని ఆయన తెలిపారు. లేబర్ ఆఫీసర్ మహేష్ కుమార్ మాట్లాడుతూప్రతి భవన నిర్మాణ కార్మికుడికి లేబర్ కార్డు తప్పనిసరి. దానితోపాటు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, బీమా ప్రయోజనాలు కార్మికులకు చేరుతాయి. ఇళ్ల నిర్మాణ సమయంలో కార్మికులు తప్పనిసరిగా భద్రతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. సీఐ రాంలాల్, ఎస్.ఐరమేష్ మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో శ్రద్ధ వహిస్తూ భద్రతా పరికరాలువాడడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చు. కార్మికులు జాగ్రత్తగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కార్మికులు కూడా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోరారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం సజావుగా జరిగేందుకు అధికారులు, కార్మికులు కలసి పనిచేయాలని నిర్ణయం తీసుకున్నారు.

### ఊట్కూర్ మండలంలో ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలు

**ఊట్కూర్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** ఊట్కూర్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ మరియు జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు పాఠశాల క్రీడా సమాఖ్య (ఎస్‌జిఎఫ్) ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించబడుతున్నాయి. ఈ పోటీలు సెప్టెంబర్ 19న ఊట్కూర్ మండలం చిన్న పొర్ల గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ ప్రాంగణంలో జరుగనున్నాయి. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మాధవి మాట్లాడుతూ అండర్ 17 వయస్సు గల బాల, బాలికల జట్ల మధ్య కబడ్డీ, వాలీబాల్, ఖో ఖో వంటి క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలంలోని పాఠశాలలు తమ విద్యార్థులను జట్లుగా తయారు చేసి పోటీలకు పంపాలనిసూచించారు. అదేవిధంగాఒక వయస్సు గ్రూపులో పాల్గొన్న విద్యార్థులు మరో వయస్సు గ్రూపులో పాల్గొనరా టదని స్పష్టం చేశారు. విద్యార్థులను, తీసుకువచ్చేటప్పుడు తప్పనిసరిగా వారిబర్త్ సర్టిఫికేట్ లేదాబోనఫైడ్ సర్టిఫికేట్‌తో పాటు విద్యార్థుల ఫోన్‌నంబర్ తీసుకురావాలని ఆదేశించారు. పోటీలలో పాల్గొనబోయే అన్ని జట్లు ఉదయం9గంటలలోపు క్రీడాప్రాంగణానికి చేరుకోవాలని ఎంఈఓ ప్రకటనలో తెలిపారు.

## హత్య కేసులో జీవిత ఖైదు

**రూ.1000 జరిమాన**

**దేవరకద్ర, సెప్టెంబరు17 ప్రభాతవార్త:** బిచ్చగాడిని హత్యచేసిన కేసులో నిందితులకు బుధవారం జీవిత ఖైదు విధిస్తూ జిల్లా అదనపు ఎస్సీ,ఎస్టీ న్యాయస్థానం తీర్పిచ్చింది. దేవరకద్ర ఎస్ఐ నాగన్న తెలిపిన వివరాల ప్రకారం 18.04.2024 రోజున దేవరకద్ర మండల కేంద్రంలోని ఆర్ఓబి కింద మరికల్‌కు గ్రామానికి చెందిన వెంకటయ్య (65)తండ్రి సాయన్న అనే భిక్షాటన చేసే వ్యక్తిని రాళ్లతో కొట్టి హత్య చేసిన సంఘటనలో వెంకటేష్ తండ్రి చిన్నప్ప,ఇరిగంటి శివ అలియాస్‌కార్తీక్ తండ్రి శంకర్‌లు హత్య చేసినట్లు రుజువు కావడంతో వెంకటేష్ తండ్రి చిన్నప్పకు జీవిత ఖైదు,రూ.1000 జరిమాన విధిస్తూ ఎస్సీ,ఎస్టీ కోర్టు న్యాయమూర్తి శారద దేవి తీర్పు వెలువరించారని తెలిపారు. కేసు దర్యాప్తు విచారణలో కృషి చేసిన పోలీస్ అధికారులను ఎస్పీ డి.జానకి అభినందించారు. ఎంతటి వారైనా తప్పు చేస్తే చట్టం నుంచి తప్పించుకోలేరని జిల్లా ఎస్పి డి.జానకి తెలిపారు.

## మాజీ ఎంపీటీసీని పరామర్శించిన ఎమ్మెల్సీ చలా

**ఇటిక్యాల సెప్టెంబర్17, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వల్లూరు గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి కృష్ణ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో వైద్య చికిత్స పొందారు. బుధవారం విషయం తెలుసుకున్న ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి వల్లూరు గ్రామానికి చేరుకుని మాజీ ఎంపిటిసి కృష్ణను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు కిషోర్.గిడ్డారెడ్డి. స్థానిక గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ పట్టివేత

**నారాయణ పేట, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** నారాయణ పేట జిల్లా కోస్గి పోలీస్ స్టేషన్ పరిధిలో లింగాల్ చేడు వాగు నుండి కోస్గికి అర్ధరాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా కోస్గి శివారులో టాస్క్‌ఫోర్స్, మరికల్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక ఇసుక టిప్పర్‌ను పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విచారణలో డ్రైవర్ ఓనర్‌గా మహబూబ్ నగర్‌కు చెందిన శ్రీకాంత్‌తండ్రి చంద్రయ్య ఉన్నట్లు తేలింది. అక్రమంగా ఇసుక తరలించినందుకు శ్రీకాంత్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు కోస్గి ఎస్సై॥ ఆంజనేయులు తెలిపారు.

## అధికారంలోకి వస్తాం..అధికారికంగా నిర్వహిస్తాం

■ బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందని తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహిస్తామని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ విశ్వాసం వ్యక్తం చేశారు. బుధవారం తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ తరపున జిల్లా పార్టీ కార్యాలయం దగ్గర జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్ ,రఘురామయ్య గౌడ్, పట్టణ అధ్యక్షులుపోషల్ వినోద్,లక్ష్మీ శ్యాంసుందర్‌గౌడ్,నందు నామాజీ, రఘువీర్ యాదవ్, సిద్ధి వెంకట్ రాములు, కృష్ణ,శ్యామ్ సుందర్ గౌడ్, మిర్చి వెంకటయ్య, గోపాల్‌యాదవ్ ,రమేష్, విజయ్, నవలే శ్రీనివాసకమలాపూర్,వడ్డేదత్తు,నక్క సత్యనారాయణ, వై.నారాయణరెడ్డి, జాజాపూర్ మణిశంకర్,మోహన్ డీలర్ మణి, కిరణ్, చేతన్‌భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారాయణపేట జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడిగా మేరువ రాజు

**అమరచింత సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** అమరచింత పట్టణానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు మేరువ రాజును నారాయణపేట జిల్లా బిజెపి ఉపాధ్యక్షులుగా ఎంపికయ్యారు. పాలమూరు పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ బుధవారం ప్రకటించారని ఆయన తెలిపారు. నారాయణపేట జిల్లా బిజెపి ఉపాధ్యక్షులుగా ఎం రాజు ఎంపిక పట్ల అమరచింత మండల బిజెపి అధ్యక్షురాలు మంగ లావణ్య, బిజెపి మండల కార్యదర్శి వినోద్ కుమార్, మల్లారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు శ్యామ భాస్కర్, మరాఠీ అశోక్ కుమార్, భరత్, మంగ ఆంజనేయులు, అనిల్, బిజెపి నాయకులు, కార్యకర్తలు హర్షం ప్రకటించారు.

## గొర్రెలను ఢీ కొట్టిన బొలెరో వాహనం

**శ్రీరంగాపూర్, సెప్టెంబరు17 ప్రభాతవార్త:** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని కంబాలపూరు కంచిరావుపల్లి మధ్యలో కంబలాపూర్ రైస్ మిల్లు దగ్గర కంబలాపూర్ గ్రామానికి చెందిన ఎరుకలి శంకరయ్య గొర్రెలను కంచిరావుపల్లికి చెందిన బొలెరో వాహనం కంచిరావుపల్లి నుంచి వస్తూ గొర్రెలను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 12 గొర్రెలు చనిపోగా 4 గొర్రెలు గాయాల పాలు కావడం జరిగింది. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

## ఇసుక డంపులను సీజ్ చేసిన అధికారులు

**చిన్నచింతకుంట, సెప్టెంబరు17 ప్రభాతవార్త:** మండలంలోని వివిధ గ్రామాల నుంచి ఇందిరమ్మ ఇండ్ల పేరిట అనుమతులు తీసుకొని ఇతర ప్రాంతాలకు అక్రమంగా ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇసుక అక్రమార్కులు, బుధవారం మండలంలోని మద్దూర్ శివారులో గల సర్వేనెంబర్ 250 వ్యవసాయ భూమిలో గుర్తుతెలియని వ్యక్తులు అక్రమంగా ఇసుకను డంపు చేశారని సమాచారం మేరకు వెళ్లి చూడగా అక్రమంగా ఇసుకను డంపు చేసిన ప్రాంతానికి తహసిల్దారు ఎల్లన్న, ఎస్సై రామ్లాల్ నాయక్‌లు వెళ్లి అట్టి ఇసుక డంపును సీజ్ చేసి మద్దూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారునికిచాలన్ ద్వారా విక్రయించామని అధికారులు తెలిపారు. ఎవరైనా ఇందిరమ్మ ఇండ్ల పేరిట అనుమతులు తీసుకొని అక్రమంగా ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తే కఠినచర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. వీరి వెంట ఆర్ఐలు తిరుపతయ్య, అమీర్‌లు ఉన్నారు.

## పెద్ద ధన్వాడ గ్రామానికి బిటి రోడ్డు మంజూరు

**అలంపూర్ సెప్టెంబర్17, ప్రభాతవార్త:** 4 కిలోమీటర్ల బి.టి. రోడ్డుకు 3 కోట్ల 65 లక్షలు మంజూరు చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యువరాజ్, ఆ గ్రామ మాజీ సర్పంచ్ అలెగ్జాండర్లు తెలిపారు. వారు మాట్లాడుతూ,ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే డా. ఎస్.ఏ.సంపత్ కుమార్ ఆశీస్సులతో సి.టీ. పాడు గ్రామం నుండి పెద్ద ధన్వాడ గ్రామానికి స్వతంత్రం వచ్చినప్పటి నుంచి గ్రామానికి రోడ్డు లేనందువలన ఆ గ్రామ ప్రజలు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భంగా మొన్న జరిగిన పెద్ద ధన్వాడ గ్రామ సంపత్ కుమార్ గారి పర్యటనలో భాగంగా పెద్ద ధన్వాడ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల పిలుపుమేరకు బీటీ రోడ్డు మంజూరు చేయాలని కోరడం జరిగింది అన్నారు. దానికి స్పందిస్తూ ముఖ్యమంత్రితో మాట్లాడి ప్రత్యేకంగా బుధవారం జీవో పాస్ చేసి నిధులను మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. బుధవారం జిల్లా ఇంజనీరింగ్ ఆఫీసర్ వచ్చి కాలువలు. రోడ్డు వెడల్పు పొడవు కొలతలు తీసుకొని ప్రొజెటింగ్ తయారు చేయాలని ఆదేశాలు ఉన్నందువలన సంబంధిత డి ఈ మరియు, ఏఈ పంచాయతీ సెక్రెటరీ మరియు గ్రామ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కొలతలన్నీ తీసుకుని ప్రొజెటింగ్ తయారు చేయాలని అన్నారు .గ్రామానికి రోడ్డు మంజూరు కావడంతో ప్రజలు సంపత్ కుమార్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మద్దిలేట్టి బజారి, యోహాన్ ,ఆల్ ఫ్రెండ్స్ ఎల్లప్ప ,నాగరాజు, దేవారం ప్రసాద్, రాజారత్నం, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లక్ష్యాన్ని చేరుకోవాలి

**మొదటి పేజీ తరువాయి భాగం..**

కల్పించడం ప్రభుత్వ సంకల్పం ఇందుకోసం ఇండ్ల నిర్మాణం వేగవంతం చేసి నెలలోపు పనులు పూర్తి అయ్యేలా చూడాలి అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంను విజయవంతంగా పూర్తి చేయడానికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు జిల్లాకు కేటాయించిన ఇండ్ల నిర్మాణాల లక్ష్యాన్ని వీలైనంత త్వరగా చేరుకోవాలని ఆమె సూచించారు. అదేవిధంగా ప్రతి ఇంటి బేస్‌మెంట్ లెవెల్ పూర్తయిన ప్రగతిని ఎప్పటికప్పుడు పంపాలని పూర్తయిన ఇండ్ల ఫినిషింగ్ రిపోర్టులను వారానికోసారి అందించాలని సూచించారు. టార్గెట్ ప్రకారం అన్ని యూనిట్లు కట్టుబడి ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో ఇండ్ల నిర్మాణ పురోగతి గురించి మండలాల వారీగా అధికారులు వివరాలు తెలియజేశారు. ఈ సమావేశంలో హౌసింగ్ పిడి శంకర్, డిఎల్‌పి సుధాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు,వార్డు ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమంలో తెలంగాణ ఆదర్శం

**మొదటి పేజీ తరువాయి భాగం..**

15మండలములకు స్కూల్ యూనిఫామ్స్ కుట్టిన ఛార్జీలు రూ.75 లక్షలు మంజూరు చేయ డమైనది.ప్రస్తుతం యాసంగి కాలంలో 110 ఐకెపి వరి కొనుగోలు కేంద్రాల ద్వారా 70 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది. జిల్లాలో 7 మండలాలకు 7 బస్సులు కేటా యించడంజరిగింది.వీటి ద్వారా ప్రతి నెల రూ.69,468 అద్దెమండల సమాఖ్యలకు విడుదల చేయడం జరిగిందన్నారు. స్త్రీనిధి ద్వారాగత సంవత్సరం37 కోట్లుఋణాలు ఇవ్వడం జరిగింద న్నారు. ప్రాథమిక పాఠశాలలో చదువులో వెనుకబడిన 3, 4, 5 తరగతుల విద్యార్థులకు ఎఐ ద్వారా కంప్యూటర్‌ఆధారిత విద్యను అందించడానికి 71పాఠశాలలలో ఎఐ ల్యాబ్‌లను ప్రారంభిం చడం జరిగినది. ఈవిద్యా సంవత్సరంలో 211 ప్రాథమిక పాఠశాలలలో ఎఎక్స్ ఎల్ ల్యాబ్స్ 3కోట్ల రూపాయలతో ప్రారంభించడం జరిగినది. జిల్లాలో15కెజిబివిలలో 4,132విద్యార్థులు చదువుతు న్నారు. కెజిబివిలలో మైనర్ రిపేర్ల కోసం 1.50 కోట్లు మంజూరు అయి పనులు పురోగతిలో వున్నాయన్నారు.బతుకమ్మ సంబరాలు రాష్ట్ర సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ప్రకృతి పండుగ21 నుండి గ్రామ గ్రామాన ప్రతి వాడలో ఘనంగా నిర్వహించుకోవాలని మంత్రి అన్నారు.

**అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు :** ప్రజాపాలన దినోత్సవం వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. అనంతరం స్వాతంత్ర్య సమరయో ధులను మంత్రి జూపల్లి కృష్ణా రావు,శాసన సభ్యులు,కలెక్టర్ ఘనంగా సత్కరించారు.

## కొండారెడ్డిపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి

**మొదటి పేజీ తరువాయి భాగం..**

వినియోగానికి అందించాలని స్పష్టం చేశారు. విద్యుత్ సదుపాయాలు మెరుగుపరచడంపై కూడా కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. విద్యుత్ లైన్లను భూమి లోపల ఏర్పాటు చేయడం ద్వారా సురక్షితమైన మరియు ఆధునిక సదుపాయాలు అందించవచ్చని సూచించారు. అదేవిధంగా గ్రామంలో సోలార్ పద్ధతిలో వీధిలైట్లు అమర్చాలని, వాటి కోసం అవసరమైన కరెంటు స్తంభాలను సిద్ధం చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు.ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు సమకూర్చడమే ప్రభుత్వప్రధాన లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. కాబట్టి సంబంధిత శాఖాధికారులు ప్రణాళికాబద్ధంగా, సమన్వయంతో, పారదర్శకతతో పనులు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి స్వగ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఎలాంటి ఆటంకం లేకుండా, నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొండారెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు అచ్చంపేట నియోజకవర్గానికి గుర్తింపు వచ్చేలా ఉండాలని,నిర్ణీత గడువులోగా వాటిని పూర్తి చేయాలని ఆయన సూచించారు.ఇప్పటికే అభివృద్ధి పనులకు కావలసిన నిధులను ప్రభుత్వం మంజూరుచేసినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. అదనంగా చేపట్టిన పనులకు అవసరమైన అనుమతుల మంజూరు ప్రక్రియను వేగవంతం చేసే దిశగా తక్షణ చర్యలు తీసుకుంటానని తెలిపారు. గ్రామంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో కలెక్టర్ ఎమ్మెల్యే పరిశీలించి పలు సూచనలు సలహాలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు,మండల స్థాయి అధికారులు ప్రజా ప్రతి నిధులు, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**మొదటి పేజీ తరువాయి భాగం..**

వ్యయంతో నిర్మాణ దశలో ఉన్నాయని చెప్పారు. అదనంగా 687 డబుల్ బెడ్ ఇళ్లు 42 కోట్ల వ్యయంతో నిర్మించి లబ్ధిదారులకు పంపిణీ చేశామని వివరించారు. వైద్యరంగాన్ని బలోపేతం చేయడంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆరోగ్యరంగంపై 16 వేల 521 కోట్ల రూపాయల వ్యయం చేశామని చెప్పారు.జిల్లాలో 34 ఎకరాల విస్తీర్ణంలో 101 కోట్లు 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో మెడికల్ కాలేజీ,నర్సింగ్ కాలేజీ,అకడమిక్ బ్లాక్,క్రిటికల్ కేర్ యూనిట్లు మంజూరు చేయబడ్డాయనివివరించారు.శరవేగంగా కొనసాగసాగునీటి వనరుల పెంపుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని,పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు సాగు నీరు చేరేలా కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం జిల్లాలో 2 లక్షల 61 వేల 655 ఎకరాలకు సాగు నీరు అందజేస్తున్నామని వివరించారు. భారతదేశ భవిష్యత్తు రూపకల్పనలో తెలంగాణకు కీలక పాత్ర ఉందని,అందుకు"తెలంగాణ రైజింగ్ – 2047" అనే దార్శనిక పత్రాన్ని రూపొందించామని అన్నారు.2035 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా,2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దుతూ, ప్రపంచ వేదికపై గర్వంగా నిలబెట్టడం మా ప్రభుత్వ సంకల్పం" అని అన్నారు.ఈ సందర్భంగా బాల భవన్,నాట్య మయూరి నృత్య శిక్షణ కేంద్రం, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం ముఖ్యఅతిథి చేతుల మీదుగా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మెమెం టోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్,జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు,గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు,అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ,నర్సింగరావు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు,గద్వాల్ మార్కెట్ యార్డు చైర్మన్ నల్ల హనుమంతు,అలంపూర్ మార్కెట్ యార్డు చైర్మన్ దొడప్ప,ఆర్.డి.ఓ. అలివేలు,ఏ. ఓ.భూపాల్‌రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ రక్షణ కోసమే బిజెపిలో చేరా...

**మొదటి పేజీ తరువాయి భాగం..**

హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో తల్లోజు ఆచారి మాట్లాడుతూ అచ్చంపేట ప్రజల ఆకాంక్ష నెరవేర్చేందుకు భారతీయ జనతా పార్టీల చేరిన గువ్వల బాలరాజును కమల సైనికులు గుండెల్లో పెట్టుకొని రానున్న ఎన్నికల్లో అచ్చంపేట గడ్డపై కమలం జండా ఎగరవేసి నరేంద్ర మోడీకి కానుకగా అందించేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలకులు ఇష్టా రైతుల వివరించి బిజెపి కార్యకర్తలపై పోలీసులచే అరాచకాలకు తెర లేపితే సహించేది లేదని ఆయన గుర్తు చేశారు. అనంతరం గువ్వల బాలరాజ్ మాట్లాడుతూ ఇష్ట రీతిలో ఒకరికి ఒక న్యాయం అంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. 60 ఏళ్ళ కాంగ్రెస్ పాలనలో పార్లమెంట్లో అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టలేదని విమర్శించారు. ప్రధాని మోడీ పాలనలో పెట్టారని గుర్తుచేశారు.ఎబిసిడి వర్గీకరణను అమలు చేసింది బిజెపి అని అన్నారు. గువ్వల ఒక్కరే బిజెపికి పోయారు అని, కొంత మంది తో అచ్చంపేటలో సమావేశం పెట్టించి తప్పుడు ప్రచారాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు అచ్చంపేటలో జరిగిన అఖండ ర్యాలీని చూసి సిగ్గు తెచ్చుకోవాలని ఆయన ఎద్దేవా చేశారు.నేను ఎమ్మెల్యేగా వున్నప్పుడు ఉమామహేశ్వర రిజర్వాయర్‌ను నిర్మించాలని పట్టు పట్టానని, కేటీఆర్ ఎందుకు రాలేదని ప్రశ్నించారు.గువ్వల ఓడిపోలేదు బిఆర్ఎస్ నాయకులు కుట్రతో ఓడించారని గువ్వల గెలిస్తే ఎదురిస్తాడని, గులాం గిరి చేసేవారికి బిఆర్ఎస్ ప్రాధాన్యతనిస్తున్నారని విమర్శించారు. అచ్చంపేటకు గులాబీ జెండాను తెచ్చింది గువ్వలనే అని పేర్కొన్నారు. ఇప్పుడు కూడా ఒక్కడినే వచ్చాను అని అనుకోకండిఅచ్చంపేటలో కాషాయ సైనికులు నేను తయారు చేస్తే తయారు కాలేదు. వాళ్లకు దేశ భక్తి ఉందని రానున్న రోజుల్లో అచ్చంపేట గడ్డపై బిజెపి జెండాను ఎగురవేసెందుకు సిద్ధంగా వున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ మండల నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులు ప్రారంభం

**రాజాపూర్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** ప్రియతమ నాయకులు జననేత, జనుంపల్లి అనిరుద్ రెడ్డి శాసనసభ్యులు ప్రత్యేక సహకారంతో బుధవారం రాజాపూర్ మండలం ఖానాపూర్ గ్రామంలో ,నూతన గ్రామపంచాయతీ స్లాబ్ పనులను పరిశీలించారు. కాంగ్రెస్ నాయకులుప్రజా పాలనలో అభివృద్ధి సంక్షేమ ఫలాలను గ్రామీణ ప్రజలకు అందించడంలో, ప్రభుత్వ అధికారులతో పాటు గ్రామపంచాయతీ భవనాలే కేంద్రబిందువులు అన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి బాలానగర్ ఎఎంసి వైస్ చైర్మన్ శేఖర్ గౌడ్, విస్లావత్ శ్రీనివాసులు నాయక్, గోపీనాథ్ నాయక్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు, శ్రీకాంత్ రెడ్డి ఐవైసి అధ్యక్షులు జడ్చర్ల ,వెంకట్ నాయక్ ఐవైసి ఉపాధ్యక్షులు, కావలి శివకుమార్ పిసిసి సోషల్ మీడియా కో ఆర్డినేటర్, గణేష్ నాయక్ ఐవైసి అధ్యక్షులు ఆర్‌జెపి, యాదిరెడ్డి,బాంద్ర రాములు,నార్యానాయక్, లక్ష్మణ్ నాయక్, ధర్మ నాయక్, శివకుమార్ నాయక్, శ్రీనివాసులు గౌడ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులకు సన్మానం

**ఆత్మకూర్ సెప్టెంబర్17, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎస్ జి ఎఫ్ ఐ క్రీడోత్స వాలలో భాగంగా మండల స్థాయి క్రీడలను నిర్వహించడం నేపథ్యంలో ఆత్మకూర్ పట్టణానికి చెందిన శ్రీవాణి పాఠశాల విద్యార్థులు నవీన్, శ్రీరామ్, వినయ్ కుమార్ తదితరులు జిల్లా స్థాయి కబడ్డీ క్రీడలకు ఎంపికైన నేపథ్యంలో పాఠశాల యాజమాన్యం బుధవారం రోజు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డిజె విశ్వేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన మండల స్థాయి క్రీడలకు గాను శ్రీవాణి పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడలకు ఎంపిక కావడం సంతోషకరమైన విషయం అన్నారు. విద్యార్థులు జిల్లా స్థాయిలో రాణించి రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపిక కావడమే కాకుండా పాఠశాలకు ఆత్మకూరు పట్టణానికి పేరు ప్రఖ్యాతలు సాధించి పెట్టాలని సూచించారు.

## ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు











**వనపర్తి, సెప్టెంబరు17 ప్రభాతవార్త:** నవభారత ప్రధానమంత్రి మోడీ 75 వ జన్మదిన సందర్భంగా కొత్తకోట మండలం పాలెం గ్రామంలో యువ శక్తి ఫౌండేషన్ బిజెపి అభిమానుల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన రావుల రవీంద్రనాథ్ రెడ్డి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, కొత్తకోట బిజెపి పార్టీ మండల అధ్యక్షులు చీర్ల నరసింహ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానం, ఒకరు ఒక రక్త దానం వల్ల ముగ్గురు ప్రాణాలను కాపాడవచ్చు అని మోడీ జన్మదిన సందర్భంగా యువతకు సందేశం ఇచ్చారు. సుమారు 85 యూనిట్ల రక్తాన్ని వనపర్తి జిల్లా గవర్నమెంట్ హాస్పిటల్ కు పంపిణీ చేశారు. బిజెపి మండల సీనియర్ నాయకులు, మోడీ అభిమానులు, యువశక్తి ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు నవీన్ గొబ్బూరు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**ఊట్కూర్, సెప్టెంబరు17 ప్రభాతవార్త:** ఊట్కూర్ మండల కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయ కులు నాగురావు నామాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. భాస్కర్, మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్, కృష్ణయ్య గౌడ్, బిజెవైఎం భరత్,గోపాల్, శివప్ప, రఘువీర్, వెంకట్రాములు, రణవీర్, తారకృష్ణ, రమేష్, రవి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**వడ్డేపల్లి, సెప్టెంబరు17 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం శాంతినగర్ పట్టణంలో ప్రధానమంత్రి మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డీకే స్నిగ్ధారెడ్డి, పోతుల సురేష్ బిజెపి పార్టీలో చేరిన సందర్భంగా అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ గెలుపునకు కృషి చేస్తానని ఆయన సతీమణి వావిలాలసునీత మాజీ ఎమ్మెల్సీ బీజేపీ పార్టీలో చేరడం జరిగిందని అలాగే పార్టీ పటిష్టత కొరకు పని చేస్తానని తెలిపారు. బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు ఎస్ రామచంద్ర రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు, మాజీ మండల పార్టీ అధ్య క్షుడు నరసింహ, జిల్లా ఉపాధ్యక్షులు మధుసూదన్ గౌడ్ పాల్గొన్నారు. అలాగే జూలకల్లు గ్రామం నుంచి రక్త దానం చేసిన వవారిలో బి.గోపాల్, కె.సూరి, జి .వెంకట్ వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

**జడ్చర్ల సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ జడ్చర్ల మండల అధ్యక్షులు యట రామకృష్ణ ఆధ్వర్యంలో లింగం పేట్ గ్రామంలో నరేంద్ర మోడీ 75 వ జన్మదిన వేడుకలు, జన్మ దిన సందర్భంగా రక్తదాన శిబిరం భారీ ఎత్తులో ఇట్టి కార్యక్ర మాన్ని జడ్చర్ల మండలం కమిటీ, లింగంపేట్ బిజెపి కార్యకర్తలు ,మండల కార్యకర్తలు సహకరించి రక్త దాన శిబిరాన్ని విజయ వంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బాలా త్రిపుర సుందరి, పద్మజారెడ్డి, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షులు సాహితీ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**పెబ్బేరు, సెప్టెంబరు17 ప్రభాతవార్త:** పెబ్బేరు పట్టణంలో ప్రపంచ మెచ్చిన నాయకుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణ అధ్యక్షులు కావలి క్రాంతి కుమార్ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక రాఘవేంద్ర హాస్పిటల్ లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నారాయణ, జిల్లా జడ్పీ మాజీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకటరెడ్డి, పెద్దిరాజు, పట్టణ అధ్యక్షులు క్రాంతి కుమార్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వేమారెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు రంగస్వామి గౌడ్, రామకృష్ణ, కంచ ఆంజనేయులు, నరసింహనాయుడు, మోత రాఘవేంద్ర, డా. రాఘవేంద్ర, సర్వేశ్, లాబ్ శివ, అరుణ్, వేణు ఆర్టిస్ట్ తదితరులు పాల్గొన్నారు.

**శ్రీరంగాపూర్, సెప్టెంబరు17 ప్రభాతవార్త:** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75వ జన్మదినం సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్ నాయుడు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఉన్న శ్రీశ్రీ రంగనాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 75 కొబ్బరికాయలను కొట్టి నరేంద్ర మోడీ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. తదనంతరం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో రక్తదాన శిబిరంఏర్పాటు చేసి 20 యూనిట్లు రక్తదానం చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు డి నారాయణ, మాజీ జెడ్పి చైర్మన్ లోక్‌నాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఏ. రాఘవేంద్ర గౌడ్, యువ మోర్చా అధ్యక్షులు నరేష్, ప్రధాన కార్యదర్శి ఎల్లస్వామి యాదవ్, మండల కార్యదర్శి రాములు, బూత్ అధ్యక్షులు రాజేష్, శివయ్య పాల్గొన్నారు.

**ఆత్మకూర్ సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని గాంధీ చౌరస్తాలో ప్రత్యేకంగా తయారుచేసిన కేక్ కట్ చేసిన అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు బ్రెడ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ఆత్మకూరు మండల పార్టీ అధ్యక్షులు అశోక్ భూపాల్ యాదవ్ అధ్యక్షత వహించగా బిజెపి నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, ఆంజనేయులుముదిరాజ్,ఎల్లన్న, బిజెపి ఆత్మకూర్ ఫ్లోర్ లీడర్ అశ్విని కుమార్, మండల సూరి, బాలకృష్ణ, చందు తదితరులతో పాటుగా పలువురు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**అమరచింత సెప్టెంబర్17,ప్రభాతవార్త:** దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదిన వేడుకలు సందర్భంగా బుధవారం అమర చింత మండల కేంద్రంలోని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బస్టాండులో ఏర్పాటుచేసిన రక్త దాన శిబిరం విజయవంతం అయింది. రక్తదాన శిబిరాన్ని బిజెపి సీనియర్ నాయకులు, నాగు రావు నామాజీ, బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు, బంగ్లా లక్ష్మీకాంతరెడ్డి ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షురాలు, మంగ లావణ్య, బిజెపి సీనియర్ నాయకులు, మేరువ రాజు, క్యామ భాస్కర్,మరాఠీ అశోక్ కుమార్, ఎస్‌వెంకటేశ్వర్లు, బిజెపి మండల కార్యదర్శి, వినోద్ కుమార్, మల్లారెడ్డి, కురువ హరీష్, దుబాయ్ వెంకటేశ్వర రెడ్డి, తోకలి భీమసేన, అనిల్, రఘురామారెడ్డి, వేద విష్ణు, కొంగరి కృష్ణమూర్తి, భరత్, వీరితోపాటు వివిధ గ్రామాలకు చెందిన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**వెల్దండ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని తదితర గ్రామాలలో బిజెపి పార్టీ నాయ కులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని హైదరాబాద్–శ్రీశైలం జాతీయ రహదారిపై బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ పేరు పైన కేకును కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకొని మోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మండల పార్టీ అధ్యక్షులు కుర్మిద్ద యాదగిరి, జూలూరి బాలస్వామి,మోహన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రాజేందర్‌రెడ్డి, సంతోష్‌చారి, మట్ట విష్ణు గౌడ్, దేవేందర్‌తో పాటు తదితరులున్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

**కల్వకుర్తి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మహాత్మా గాంధీ, అంబేద్కర్, తెలంగాణ తల్లి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనం తరం క్యాంపు కార్యాలయంపైన జాతీయ జెండాను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు సురేందర్‌రెడ్డి, సుదర్శన్ రెడ్డి ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సంజీవ్ యాదవ్, పుస్తకాల రాహుల్,చంద్రకాంత్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి, పాండురంగారెడ్డి, రేష్మబేగం, విశ్వకర్మ సంఘం నాయకులు గంగాధర్‌చారి, రమేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

**వనపర్తి, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలపన చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అనాది కాలం నుండి తెలంగాణకు అత్యంత వైభవమైన చరిత్ర ఉంది. సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి పట్టుదలతో 1948వ సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదీన సువిశాల భారతదేశంలో అంతర్భాగంగా మారి రాచరిక పరిపాలన నుండి ప్రజలచే పాలించబడే ప్రజా స్వామ్య దశలోకి పరివర్తన చెందింది. ఈ రోజును మనం "తెలం గాణ ప్రజాపాలన దినోత్సవం" గా జరుపుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరరావు, జిల్లా పోలీసు కార్యాలయం ఏఓ సునందన, కొత్తకోట సీఐ రాంబాబు, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, సిసిఎస్ సీఐ రవిపాల్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు,శ్రీనివాస్, జిల్లాలోనిఎస్సైలు, పోలీసు సిబ్బంది, కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**నారాయణ పేట, సెప్టెంబరు 17ప్రభాతవార్త:** నారాయణ పేట జిల్లా కేంద్రంలో లోనిప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఎమ్మె ల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి వివిధ కార్యాలయాల్లో జాతీయ పతాకా విష్కరణ చేశారు. వ్యవసాయ మార్కెట్ కార్యాలయం మున్సి పాలిటీ కార్యాలయం,సివిఆర్ భవనంలో జాతీయ జెండా ఎగురవేసి గౌరవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఎన్నో అమరుల త్యాగాలతో ఏర్పడిన రాష్ట్రమని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గణనీయ అభివృద్ధి సాధిస్తు న్నదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేరువవుతూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. మార్కెట్ చైర్మన్ శివారెడ్డి పట్టణ అధ్యక్షుడు ఎండి సలీం, మాజీ చైర్మన్‌లు బండి వేణుగోపాల్, సుధాకర్, నాయకులు గందే చంద్రకాంత్, మనోహర్‌గౌడ్, వకీల్ సంతోష్, కోట్లరవీందర్‌రెడ్డి,మాజీ కౌన్సిలర్ మహేష్, బోయ శరణప్ప, పోస్టల్ రాజేష్, బోయ రమేష్, వెంకు గౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కోట్ల మధుసూదన్ రెడ్డి, పట్టణ మహిళా అధ్యక్షురాలు శారద, శివకుమార్, పల్ల అనిల్, యూసుఫ్, తాజ్, కుర్వ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

**ఆత్మకూర్ సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రానికి స్వాతంత్రం సిద్ధించిన రోజుగా అభివర్ణిస్తూ మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో బుధవారం రోజు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆత్మకూర్ తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో తాసిల్దార్ చాంద్ పాషా, ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో, మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ కమిషనర్ శశిధర్, ఆత్మకూరు మార్కెట్ యార్డు కార్యాలయం ముందు మార్కెట్ కమిటీ చైర్మన్ రహమ తుల్లా తదితరులు జాతీయ జెండాలను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ ఆత్మకూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు మక్తల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు తులసిరాజు యాదవ్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్ స్థానిక కాంగ్రెస్ నాయకులు దామోదర్, మని వర్ధన్ రెడ్డి, గణేష్, యాదగిరి శెట్టి తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**దేవరకద్ర, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాల లో బుధవారం ప్రజా పాలన దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ యం కల్పన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందుభారత మాతకు, తెలంగాణతల్లికి ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రత్యేక పూజలు చేశారు.ఉన్నత, ప్రాథమిక పాఠశా లల హెచ్‌యంలు కెకె శ్రీనివాస్, కల్పన, ఉపాధ్యాయులు లయన్ అశ్విని చంద్రశేఖర్, విజయ లక్ష్మీ, నాగేశ్వర్‌రెడ్డి, కె.మురళీధర్, ఆశ్రఖాద్రి,డి.శంకర్,కావాలి సుజాత, మదన్ మోహన్, విద్యా వాలంటీర్ వెంకట్రాములు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.













శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి చిత్రపటాన్ని ఊరేగింపు నిర్వహిస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు

## భక్తిశ్రద్ధలతో విశ్వకర్మ జయంతి

**లింగాల,సెప్టెంబరు17 ప్రభాతవార్త:** శ్రీ పోతులూరి వీరబ్రహ్మేం ద్రస్వామి చరిత్ర చిరస్మరణీయమని విశ్వబ్రాహ్మణ సంఘం మండలాధ్యక్షులు మురళిచారి అన్నారు. బుధవారం లింగాల మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేకపూజలు నిర్వహించి,జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. అనంతరం విశ్వబ్రాహ్మణ సంఘం మండలధ్యక్షులు మురళి చారి మాట్లాడుతూ శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ప్రపం చంలో ఏ సంఘటన జరిగిన ఆనాడే తన కాలజ్ఞానంలో రాశాడని తెలిపారు. ముందస్తుగా స్వామి రాసిన కాలజ్ఞానం నేడు జరుగుతుందని తెలిపారు.అనంతరం శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి చిత్రపటాన్ని ప్రత్యేక వాహనంలో పూలమాలతో అలంక రించి,పురవీధుల డప్పు చప్పుల మధ్య కోలాటాలతో ముఖ్యంగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు.ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘంనాయకులు శ్రీనివాసులు,కృష్ణమాచారి,బ్రహ్మాచారి, మల్ల చారి,మధు,శ్రీకాంత్,శంకరచారి,కోటయ్య,నిరంజన్,రేణాచారి, రవి, విష్ణు, మనోహర్, వెంకటేష్, కార్తీక్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

**నారాయణపేటటౌన్, సెప్టెంబరు17 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని మొనప్ప గుట్టపై బుధవారం విశ్వకర్మ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రతి సంవ త్సరం మాదిరిగా సెప్టెంబర్ 17న విశ్వకర్మ పూజలు నిర్వహిం చారు. విశ్వకర్మ జయంతి ఉత్సవాల్లో సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి,జిల్లా కార్యదర్శి బలరాం పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ హిందూ పురాణాల ప్రకారం విశ్వకర్మ స్వయంభునిగా ప్రపంచ సృష్టికర్తగా పరిగణించబడ్డాడు. కృష్ణు డు పరిపాలించిన పవిత్రమైన ద్వారక నగరాన్ని పాండవుల కోసం ఇంద్రప్రస్థ రాజ్య భవనాన్ని నిర్మించడంతోపాటు దేవతలకు అనేక అద్భుతమైన ఆయుధాలను తయారు చేశాడు అన్నారు. దివ్య వడ్రంగి అనికూడా పిలవబడ్డాడుఅన్నారు. వారితోపాటు పలువురు విశ్వకర్మ విశిష్టతను గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం సభ్యులతో బాటు తదితరులు ఉన్నారు.

**చిన్నచింతకుంట, సెప్టెంబరు17 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో కుల వృత్తిని నమ్ముకుని పనిచేస్తున్న విశ్వకర్మలను ప్రభుత్వం ఆదుకోవాలని మండల విశ్వకర్మ మనమయ సంఘం అధ్యక్షులు కొన్నూరి శ్రీనివాస్ చారి కోరారు. బుధవారం శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవింకా వాస్తు శిల్పి, సకల చరాచర సృష్టికి మూల కారకుడైన శ్రీ విశ్వకర్మ భగవాన్ జీవిత చరిత్ర మానవాళికి ఎంతో ఆచరణీయమన్నారు.ప్రభుత్వం విశ్వ కర్మల అభివృద్ధికై సహకరించాలని కోరారు.అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం నాయకులు శ్రీనివాస్ చారి,భాస్కరాచారి, కమ్మరి శ్రీనివాస్ చారి, సుదర్శన చారి, రవిచారి, అంజనేయులు చారి, మెకానిక్ వెంకటేష్ చారి, గోపాల్ చారి, భానుమూర్తి చారితో పాటు మహిళలు పాల్గొన్నారు.

## విశ్వకర్మలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలి

### జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** విశ్వబ్రాహ్మణులు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఎదిగినప్పుడే మంచి గుర్తింపు లభి స్తుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. విశ్వకర్మ జయం తిని పురస్కరించుకొని బుధవారం వనపర్తి పట్టణంలోని శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన విశ్వకర్మ యజ్ఞ మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు.నిర్వాహకులు ఆయనను ఆలయ సంప్రదాయం ప్రకారం ఆహ్వానించి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ అనాదిగా సమాజ మనుగడకోసం విశ్వకర్మల చేతివృత్తులు ప్రధాన భూమిక పోషించాయని యాంత్రిక ప్రపంచీకరణ నేపథ్యం లో వీరి కులవృత్తులకు ప్రాధాన్యత తగ్గి జీవనోపాధికి ఇబ్బందులు ఎదురయ్యాయనిపేర్కొన్నారు.అనంతర దేవాలయ కమిటీ, స్వర్ణ కార సంఘం, బులియన్ మర్చంట్ ప్రతినిధులు ఎస్పీని ఘనంగా సన్మానించారు. వివిధ రంగాలలో ప్రతిభను సాధించిన కళాకారుల ను,దేవాలయ, విశ్వబ్రాహ్మణ అభివృద్ధికి కృషిచేసిన వారిని ఎస్పీ శాలువా పూలమాలలతో సన్మానిం చారు.ఈ కార్యక్రమంలో డా.పోతేదారు యాదాచారి, దర్శనోజు సత్యనారాయణ, వేణు, మాజీకౌన్సిలర్, బ్రహ్మం, బైరోజు చంద్రశేఖర్, డా.శ్యాంసుందర్, కొండోజు గోపినాథ్, నారాయణ దాసు గోవర్ధనాచారి, చెన్నయ్య ఆచారి, వీరాచారి,కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## బైరోజుకు "విశ్వకర్మ కళా వాచస్పతి" బిరుదు ప్రదానం

**వనపర్తి, సెప్టెంబరు17 ప్రభాతవార్త:** విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రముఖ శిల్పి కవి వ్యాఖ్యాత బైరోజు చంద్ర శేఖర్‌కు విశ్వకర్మ కళా వాచస్పతి బిరుదును జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రావుల గిరిధర్ ప్రదానం చేశారు. బుధవారం వనపర్తి శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో నిర్వహించిన విశ్వకర్మ యజ్ఞ మహోత్సవానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై ఈ పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. బైరోజు చంద్ర శేఖర్ కులవృత్తి శిల్పంలోనే గాక సాహితీవేత్తగా ఇతర కళలలో చక్కని ప్రావీణ్యం కలవారని, ఆలయ కమిటీ వారు ఆయన ప్రతిభను గుర్తించి ఈ పురస్కారాన్ని అందజేయడం అభి నందనీయమని అన్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి దర్శనోజు సత్యనారాయణ,మాజీ కౌన్సిలర్ బ్రహ్మం ఆచారి,గన్నోజు మోహనాచారి, నారాయణదాసు గోవర్ధనాచారి, జానకిరామాచారి,వేణాచారి,శ్యాంసుందర్ ఆచారి తదితరులు పాల్గొన్నారు. బైరోజు చంద్ర శేఖర్‌కు అవార్డ్‌ను ప్రదానం చేయడం పట్ల సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్,దేశి రాములుయాదవ్,సాహితీవేత్తలు కందూరునారాయణరెడ్డి జనజ్వా ల,సత్తార్,గంధం నాగరాజు,సందాపురం బిచ్చయ్య, బండారు శ్రీనివాసులు,డా.టి.నరేష్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.

## ఒక్క మెసేజ్ చాలు.. ఇంటికే గంజాయి

**మొదటి పేజీ తరువాయి భాగం..**

బయటికి వచ్చింది. స్కూటీ డిక్కీలో పరిశీలించగా రూ.20వేల విలువగల 300 గ్రాముల ఎండు గంజాయి దొరికినట్లు జడ్చర్ల ఎక్సైజ్ సిఐ విప్లవ రెడ్డి తెలిపారు. ఎస్సై కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో వాహనాలతనిఖీల్లో భాగంగా యువకులు పట్టుబడినట్లు తెలిపారు. వారితో గంజాయిని స్కూటీని స్వాధీనం చేసుకున్నారు. హైదరా బాద్ నుంచి గంజాయి కొనుకోలు చేసి జడ్చర్ల పట్టణంలో విక్రయించేందుకు పతకం పన్నారు.10 గ్రాముల ప్యాకెట్టు రూ.600 విక్రయించేలా ఇన్స్టాగ్రామ్ లో సంప్రదించిన వారికి ఇంటికి వెళ్లి మరి సప్లై చేస్తున్నట్లు కార్తీక్ రెడ్డి వివరించారు. నింది తులను రిమాండుకు పంపుతున్నట్లు తెలిపారు. విచారణలో ఎక్సైజ్ కానిస్టేబుల్ సిద్దు అనిల్ తదితరులు పాల్గొన్నారు. సోషల్ మీడియా వేదికగా కూడా గంజాయి సప్లై చేస్తుండడం పోలీసులను మరింత కలవర పెడుతున్నది.

## మండల స్థాయి అండర్ 14 ,17 వాలీబాల్ టోర్నమెంట్

**దామరగిద్ద, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** దామరగిద్ద మండల కేంద్రంలో పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేడు ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో అండర్ 14 అండర్ 17 మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది. ప్రస్తుతం చదివే విద్యార్థులకు నిర్వహింపబడుతుంది. యువత, క్రీడాభిమానులు పాల్గొని ప్రోత్సహించి సహకరించి విజయవంతం చేయవలసిందిగా ప్రధానోపాధ్యాయులు సురేష్ కోరారు.